నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
21-3-2024
పేజీలు 14
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# స్వర్ణాలంకరణలో శ్రీనివాసుని దర్శనం



నక్కపల్లి, మార్చి 20 మేజర్ న్యూస్: ఉపమాక వేంకటేశ్వరస్వామి బుధవారం ఉదయం నుంచి స్వర్ణాలంకరణలో భక్తులకు విశిష్ట దర్శనమిచ్చారు. ప్రతీ ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి (కల్యాణోత్సవం) రోజున మాత్రమే ఉభయదేవే రులతో కూడిన స్వామివారు వజ్ర, వైఢూర్యాలు, పచ్చలు, కెంపులతో పొదిగిన బంగారు కిరీటా లు, చింతాకు పతకాలు, కంఠిలు, తదితర మిగతా 2లో

# కూటమిలో కుమ్ములాటలు..!

## దక్షిణంలో విభేదాలు -పునరాలోచనలో అధినేతలు -వంశీకి అధిష్ఠానం పిలుపు -పెందుర్తిలో ఊరేగింపులు, నిరసనలు -రోడ్డున పడ్డ విభేదాలు



**విశాఖపట్నం, మార్చి 20, మేజర్ న్యూస్:** కూటమిగా ఏ ము హూర్తన జత కట్టారో గానీ... టికెట్లు ప్రకటించిన తర్వాత నుంచీ వర్గాలుగా విడిపోయారు. టీడీపీ-జనసేన కూటమి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో నూ ఇదే పరిస్థితి కొనసాగుతుంటే విశాఖ అర్బన్ దక్షిణ నియోజక వర్గంలో మాత్రం కూటమి అభ్య ర్థులు ఓ అడుగు ముందుకేశారు. ఢిష్యూం ఢిష్యూం అంటూ తన్నుకు చస్తున్నారు. విశాఖ జనసేనలో రెండు వర్గాల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. వంశీ యాదవ్‌ను విశాఖ వెస్ట్ అభ్యర్థిగా ప్రకటిస్తారనే సమాచారంతో తొలి నుంచి పార్టీలో ఉన్న వర్గం ఆందోళనకు దిగింది. జనసేనలో అభ్యర్థి ప్రకటన వెలువడక ముందే గ్రూప్ తగాదాలున్నాయి. అవి ఇప్పుడు తారా స్థాయికి చేరాయి. ఈ క్రమంలో..కార్పొరేటర్ సాధిక్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చో టు చేసుకుంది. వంశీకి టికెట్ ఇస్తే ఊరుకునేది లేదని.. ఎట్టి పరిస్థితుల్లో సహకరించ బోమని.. తెగేసి చెప్పారు. అధినాయకులు ఏ ది చెబితే దానికి తలూ పడానికి తామేమీ మేకలం కాదంటూ సింబాలిక్‌గా మేకలతో నిరసన తెలిపారు. అయితే ఆ సమయంలో వంశీ వర్గీయులు మహిళలపై దాడికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వంశీ యాదవ్ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లా మని.. టికెట్ ఇస్తే మాత్రం తీవ్ర నిర్ణయం తీసుకుంటామని పవన్‌ను పలువురు మహిళలు హెచ్చరిస్తు న్నారు. టీడీపీ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ఈ నియోజక వర్గంపై గంపె డాశలు పెట్టుకుని కూటమికి ఈ నియోజక వర్గాన్ని కేటాయించడం తో ఆయన వెంటనే పార్టీకి రాజీనామా చేసి తన దారి తాను చూసుకుంటున్నారు. ఈ నియోజక వర్గంలో మాత్రం జనసేనలోనే వర్గ పోరు చిలికి చిలికి గాలి వానగా మారి ఆ పార్టీ పరువునే బజారున పడేలా మిగతా 3లో

# 'దక్షిణ' జనసేనలో ఢిష్యూం.. ఢిష్యూం..!

## -రెండుగా చీలిన జననేతలు -కార్పొరేటర్ సాధిక్, ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ వర్గాల మధ్య వాదులాట -సాధిక్ పార్టీ కార్యాలయం వద్ద కూడా గందరగోళం -కార్యకర్తల్ని చెదరగొట్టిన పోలీసులు



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

విశాఖ 'దక్షిణం' జనసేనలో టిక్కెట్ లొల్లి ముదిరింది. పార్టీ నేతలు రెండుగా చీలిపోయింది. వంశీకృష్ణయాదవ్‌కు విశాఖ దక్షిణం కేటాయిస్తున్నట్టు ప్రచారం జరుగుతుండడంతో.. ఆ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న ఆ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మిగతా 3లో

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

## ఏరాజకీయ పక్షాలకు పిలుపునిచ్చిన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లిఖార్జున



2లో

## ఏఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

# ఎన్నికలలో అనుమతులకు సింగిల్ విండో

## -జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి రూ.50 వేలకు మించి నగదుతో ప్రయాణం చేయరాదు



**అనకాపల్లి, మార్చి 20, మేజర్ న్యూస్ :** పార్లమెంటు, అసెంబ్లీలకు నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్ధులకు వివిధ అనుమతులు పొందేందుకు కలెక్టరు కార్యాలయంలో సింగిల్ విండో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశరలో ఆయన మాట్లాడుతూ పార్టీలు, అభ్యర్ధుల ప్రచారాలకు సంబంధించిన అనుమతులు పార్లమెంటు, అసెంబ్లీల రిటర్నిం గ్ అధికారులు జారీ చేస్తారని చెప్పారు. అనుమతులు ఆన్ లైన్ లో (సువిధ) యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అయితే హెలికాప్టర్, హెలిప్యాడ్, ఎయిర్ బెలూన్ లకు జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టరు మాత్రమే అనుమతి ఇస్తారని తెలిపారు. సభలు సమావేశాలు, పార్టీ కార్యాలయం ప్రారంభం, ప్రచార మిగతా 2లో

# అఖండ మెజారిటీతో ధాసన్నదే హ్యాట్రిక్ విజయం

## అభినందించిన ఉర్లాం వైసీపీ శ్రేణులు



**నరసన్నపేట, మార్చి 20, మేజర్‌న్యూస్ :** నరసన్నపేట మండలం ఉర్లాం సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌ను వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఎన్నికలలో అఖండ మిగతా 2లో

# పార్వతీపురం వైకాపాలో నిశ్శబ్ద విప్లవం..?

## కొంతమంది మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పక్క పార్టీ వైపుచూపు..! -ఈనెల 25న బేబీనయన -సమక్షంలో టీడీపీ తీర్థం..!



**పార్వతీపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** పార్వతీపురం నియోజ కవర్గ పరిధిలోని అధికార వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, క్షేత్రస్థాయి శ్రేణులు కొంతమంది పార్టీని వీడి విపక్ష తెలుగు దేశం పార్టీలోకి వెళ్ళను న్నారా..! పార్టీలో మిగతా 2లో

# సింగిల్ విండో విధానంలో అనుమతులు



**పాడేరు, మార్చి 20, మేజర్‌న్యూస్ :** పొలిటికల్ పార్టీల అభ్యర్థులకు సింగిల్ విండో విధానంలో అనుమ తులు జారీ చేస్తామని పాడేరు రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, అరకు మిగతా 2లో

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదులకు సి విజిల్ యాప్

## కంట్రోల్ రూమ్ లో టోల్ ఫ్రీ నెంబర్లు పాత్రికేయుల సమావేశం లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



2లో

# ఎన్నికలలో అనుమతులకు సింగిల్ విండో

మొదటిపేజీ తరువాయి

వాహనాలు, ఊరేగింపులు, బారికేడ్ల నిర్మాణాలకు నియోజకవర్గ ఆర్.ఓ. నుండి అనుమతులు పొందాలన్నారు. ఇంటింటి ప్రచారం, ర్యాలీలకు 48 గంటల ముందుగా అనుమతి పొందవలసి వుంటుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలో ఎవరైనా రూ.50 వేల నగదుతో పట్టుబడినట్లయితే డబ్బును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అయితే ఏ అవసరం నిమిత్తం సొమ్ము తీసుకువెళ్తున్నదీ ముందుగా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ వద్ద నమోదు చేయించుకోవలసి వుంటుందన్నారు. స్క్వాడ్ తనిఖీ సమయంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ (ఫోన్ నం.8688 365757)నకు ఫోన్ చేయించ వచ్చని వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పరిశీలకులు డి.రామమూర్తి, ఎస్.ఏ. తులసీరామ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), కె.హరనాథబాబు (ఆమ్‌ఆద్మీ) తదితరులు పాల్గొన్నారు

# దాసన్నదే అఖండ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం

మొదటిపేజీ తరువాయి

మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించేందుకు కృషి చేస్తామని, నరసన్నపేట నియోజకవర్గ పేరు ప్రతిష్టలను రాష్ట్రస్థాయిలో చేస్తామని వైయస్ఆర్సీపీ నాయకులు అన్నారు.

# సింగిల్ విండో విధానంలో అనుమతులు

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పి. ఓ వి. అభిషేక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బృందాలకు ఎన్నికల పోర్టల్స్ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సువిధ, సివిజిల్, ఎన్ కోర్, ఈ ఎస్ ఎం ఎస్ యాప్ పై అవగాహన కల్పించారు. సువిధ యాప్ నుండి దరఖాస్తులు స్వీకరించి, ఎన్ కోర్ యాప్ నుండి అనుమతులు జారీ చేస్తామన్నారు. రిటర్నింగ్ అధికారుల ఆమోదం లేకుండా ఎటుంటి అనుమతులు జారీ చేయకూడదన్నారు. సిబ్బంది అనుమతులు జారీ చేయడానికి స్వయం నిర్ణయాలు తీసుకోకూడదని చెప్పారు. అన్ని రకాల ప్రచార కార్యక్రమాలకు రాజకీయ పార్టీలు రిటర్నింగ్ అధికారులు అనుమతులు పొందాలన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల యాప్లపై అవగాహ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసీలు బి వి ఎస్ శర్మ, పి. అంబేద్కర్, సి పి ఓ ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, పాడేరు ఎంపిడి ఓ సాయి నవీన్ జి.డబ్ల్యూ ఎస్ జిల్లా సమన్వయకర్త సునీల్, పాల్గొన్నారు.

# స్వర్ణాలంకరణలో శ్రీనివాసుని దర్శనం

మొదటిపేజీ తరువాయి

ఆభరణాలతో భక్తులకు దర్శనమిస్తుంటారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

**నేత్రపర్వంగా ధ్వజారోహణం**

మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా బుధ వారం మధ్యాహ్నం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలా చార్యులు,నండూరి రాజ గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు పెద్దపల్లకీపై ధ్వజాన్ని అమర్చి, ఉభయదేవేరులతో కూడిన స్వామి వారిని అలంకరించి మాఢవీధుల్లో ఊరేగింపు చేశారు. తదుపరి ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి, ధ్వజారోహణం చేశారు. ధూప,దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి, భక్తులకు పొంగలి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

**వెంకన్నను దర్శించుకున్న డీఐజీ, ఎస్పీ**

ఉపమాక వేంకటేశ్వరస్వామిని బుధవారం మధ్యాహ్నం డీఐజీ విశాల్ గున్నీ, జిల్లా ఎస్పీ కేవీ మురళీ కృష్ణ దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామిని, ఉభయదేవేరుల తో కూడిన స్వామివారిని వారు దర్శించుకున్నారు. స్వామి వారి చిత్రపటాన్ని, శేష వస్త్రాని బహూక రించి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయం బయట డీఐజీ విశాల్ గున్నీ స్థానిక విలేక ర్లతో మాట్లాడారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వారి వెంట డీఎస్పీ జీఆర్ఆర్ మోహన్, సీఐ ఎ.విజయ్ మార్ పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు సందర్భంగా బుధ వారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అనేక సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా అలరించాయి. యలమంచిలి గౌరీ శంకర్ కూచిపూడి బృందం చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేంపాడు, ఎన్.నర్సాపురం సహా మరి కొన్ని గ్రామాలకు చెందిన కోలాట బృందాలు చేసిన ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి

# పార్వతీపురం వైకాపాలో నిశ్శబ్ద విప్లవం..?

మొదటిపేజీ తరువాయి

ఉంటే భవిష్యత్తు ఉండదనుకొని దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని యోచిస్తు న్నారా..! గత ఐదు సంవత్సరాలుగా జమ్మన వర్గంగా పేరుబడి ఎమ్మెల్యే వర్గం నుండి సహాయ నిరాకరణకు గురి అయ్యి అవమానపడ్డ క్షేత్రస్థాయి కార్యకర్తలు కొంతమంది ఇకమీదట పార్టీలో ఇమడ లేక బయటకు పోతున్నారా అంటే అవుననే సమాధానాలు ఆ పార్టీ నేతలు నుండే గట్టిగా వినిపిస్తున్నాయి. పార్వతీపురం నుండి అధికార పార్టీ తరఫున ఎమ్మెల్యే అలజంగి జోగారావు తో పాటు టిట్కో చైర్మన్ జమాన ప్రసన్నకుమార్ మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి లు టిక్కెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. అధిష్టానం మరో మారు ఎమ్మెల్యే జోగారావుకు అవకాశం ఇవ్వడంతో మనస్థాపానికి గురైన జమ్మన జయమణి వర్గాలకు చెందిన కొంతమంది నాయకులు కార్యకర్తలు పార్టీలో ఇమడలేమంటూ బయట పడటానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చుక్క పోలినాయుడు, సీతానగరం నుండి ఒకరిద్దరు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీని వీడిన విషయం విధితమే. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రాబోయేది టిడిపి భాజపా జనసేనకూటమి అన్న విషయాన్ని మెజారిటీ సర్వే సంస్థలు రాజకీయ విశ్లేషకులు తో పాటు గత ఎన్నికల్లో అన్నీ తామై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలుపు తీరాలకు నడిపించిన ఐపాక్ టీం నాయకులు ప్రశాంత్ కిషోర్ వంటి ఉద్దండులు ఈసారి జగన్ ప్రభుత్వానికి ఎన్నికల్లో చుక్కెదురు తప్పదని జోష్యం చెబుతున్న తరుణంలో ఇప్పటినుండే అధికారంలోకి రాబోయే పార్టీలో చేరితే భవిష్యత్తు బాగుంటుందన్న ఆలోచనతో పార్టీ వీడేందుకు నిర్ణయించుకున్నట్లు పలువురు పేర్కొనడం గమనార్హం. గత అనుభవాల దృష్ట్యా ఎమ్మెల్యేగా జోగారావు గెలిచినప్పటికీ విపక్ష వర్గీయులకు అవమానాలు తప్పితే అవకాశాలు ఉండవన్న అనుమానంతో ముందే జాగ్రత్త పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సేఫ్ జోన్ కోసం ఏర్పాటు చేసుకునే పనిలో భాగంగా ఈ నెల 25న ముహూర్తం పెట్టుకొని బొబ్బిలి రాజులు బేబీ నాయనా సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకోనున్నారని పార్టీ వర్గాల్లోగుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జమ్మన వారిలో కొంతమందికి సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వారంతాససేమిరా అన్నట్లు బోగట్ట. గత ఎన్నికల్లో రేయి పగలు తేడా లేకుండా ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు కొంతమందికి ఎమ్మెల్యే అయిన తర్వాత పక్కన పెట్టారన్న అవమానాలను భరించుకోలేక రానున్న ఎన్నికల్లో మరోసారి పునరావృతం కాకుండా ముందుగానే ఆయా శ్రేణులు జాగ్రత్త పడుతున్నట్లు కొద్దిమంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం కనిపిస్తుంది. ఈసారి టిక్కెట్టు ప్రకటించిన తర్వాత ఎమ్మెల్యే తమ అవసరం లేదన్నట్లు తమతో మాట్లాడలేదని ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్తు ఏంటన్నా అనుమానంతో బయటపడుతున్నట్లు సీతానగరం పార్వతీపురం మండలాలకు తోపాటు పార్వతిపురం పట్టణానికి చెందిన ఒకరిద్దరూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా రాజకీయాలలో అపర చాణిక్యుడు గా పేరు పొందిన ఎమ్మెల్యే జోగారావు తన బుద్ధి కుశలతతో ఏ మేరకు నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించి అసమ్మతి గలాన్ని నిలువరిస్తారో వేచి చూడాల్సిందే.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదులకు సి విజిల్ యాప్

విజయనగరం బ్యూరో, మార్చి 20, మేజర్‌న్యూస్: ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదుల కోసం పబ్లిక్ యాప్ సి విజిల్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అదే విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేసి సిబ్బందిని 24/7 ఫోన్ వద్ద అందుబాటు లో ఉంచడం జరిగిందని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో కలెక్టర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి విజిల్ యాప్ లో మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను పంపవచ్చని తెలిపారు. పార్టీలకు చెందిన వారు మద్యం, నగదు, బహుమతులు వంటివి పంపిణీ చేసినా లైవ్ ఫోటో లు, వీడియో ల ద్వారా ఈ యాప్ నందు పంపాలని తెలిపారు. ఈ యాప్ లో పెట్టిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు 1950 కాల్ సెంటర్ నెంబర్ కు కూడా ఫిర్యాదులను చేయవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ లో రెండు ల్యాండ్ లైన్ నంబర్ లను ఏర్పాటు చేసామని, 08922 -797120 , 09822-797124 నెంబర్లకు కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులను , ఎన్నికల సమాచారం కోసం ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రింట్ మీడియా లో వచ్చే పొలిటికల్ వార్తలను ప్రెస్ కౌన్సిల్ నిబంధనలకు లోబడి ఉండాలని స్పష్టం చేసారు. ఎలక్ట్రానిక్ మీడియాలో , సోషల్ మీడియా లో పొలిటికల్ ప్రకటనల కోసం వచ్చే వీడియో లకు, ఆడియోలకుఎం సి ఎం సి ప్రీ సరిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పక్షపాత రహితంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకు న్నామని, మీడియా , ప్రజలు సహకరించాలని కోరారు. మీడియా సమావేశంలో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డి.ఐ.పి.ఆర్.ఓ డి. రమేష్, పాల్గొన్నారు

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

విశాఖపట్నం, మార్చి 20 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో సాధారణ ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున అన్ని రాజకీయ పక్షాలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ తదితర ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో స్థానిక వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విస్తృత అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన రోజు నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అనగా జూన్ 6వ తేదీ వరకు ఈ కోడ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. రాజకీయ పక్షాలకు చెందిన ప్రతి అభ్యర్థిపై నిఘా ఉంటుందని, వారు ఖర్చు చేసే ప్రతి పైసాను ఎన్నికల వ్యయంలో లెక్కిస్తామని పేర్కొన్నారు. పౌరులు కోడ్ ఉల్లంఘన సంబంధించి చర్యలు గుర్తించినచో సి.విజల్ యాప్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని, నమోదు చేసిన 100 నిమిషాల్లో స్పందించి ఫిర్యాదుదారునికి తీసుకున్న చర్యలు గురించి తెలియజేస్తామని చెప్పారు. ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికపుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందిస్తామని తెలిపారు. ఊహాగానాలకు తావిస్తూ ధృవీకరణ చేసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని, వార్తలను ప్రచారం చేసేముందు జిల్లా ఎన్నికల అధికారి లేదా రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి సరైన సమాచారాన్ని పొందిన తదుపరి మాత్రమే ప్రచారం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మీడియా ప్రతినిధులకు సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించాలి : సీపీ డా.ఎ. రవిశంకర్

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ**

రాజకీయ పార్టీ లేదా వ్యక్తులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఎన్నికల వేళ ప్రజలు నచ్చిన విధంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రధాన ఉద్దేశమన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూలుతో ఎం.సి.సి. అమల్లోకి వచ్చిందన్నారు. పర్యవేక్షణ నిమిత్తం ప్రతి నియోజకవర్గంలో ఎనిమిది బృందాలను నియమించామని, జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో



ఇటువంటి బృందాలు పని చేస్తున్నట్లు చెప్పారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించాలి : సీపీ డా.ఎ.రవిశంకర్**

జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయ పక్షాలు వ్యవహరించాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పక్షాలు నిర్వహించే సమావేశాలు, సభలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్లు వినియోగించుకునే ముందు ఆయా రిటర్నింగ్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు.

# కూటమిలో కుమ్ములాటలు..!

**మొదటిపేజీ తరువాయి**

చేస్తుంది. వంశీకృష్ణ యాదవ్‌కు సహకరించేది లేదంటూ స్థానిక నేతల హెచ్చరికలతో ఏరోజు ఏ మలుపు తిరుగుతుందో తెలీక నేతలు తలలు పట్టుకుంటున్నారు. మొత్తానికి ఈ పంచాయితీ మొత్తం అధిష్టానం దృష్టికి వెళ్లడంతో వంశీకి బుధవారం కబురొచ్చింది. కూటమి అధినేతలు పునరాలోచనలో పడ్డట్టు ప్రచారం జరుగుతోంది.

**అనకాపల్లిలోనూ అంతే ...!**

అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు జనసేనాని పవన్ కళ్యాణ్ ఎలాంటి ఆలస్యం చేయకుండా సీటు ఖరారు చేసేశారు. దీంతో అప్పటి వరకూ ఆ సీటుపై కన్నేసిన పరుచూరి భాస్కరరావు వెంటనే అలక పాన్పు ఎక్కారు. దాదాపు అయిదేళ్లుగా చేసిన సేవకు ఇదేనా గుర్తింపు అంటూ మూతి తిప్పి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. టీడీపీ ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యన్నారాయణ కూడా తనకు కాకుండా కూటమి అభ్యర్థిగా జనసేనకు కేటాయించడాన్ని జీర్ణించుకోలేక ఆందోళనను చేపట్టారు. మొత్తానికి అధినాయకుని హామీతో కాస్త మెత్తబడినట్టు కనిపించినా ఆయన పూర్తి స్థాయిలో జనసేనకు ఎలా సహకరిస్తారోనన్నది అనుమానమే.

పెందుర్తిలో పీఠముడి..!

పెందుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో టీడీపీ–జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు సీటు దక్కినా ఆ కూటమి ముఖ్య నేతల నుంచే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎన్నికల్లో సహకరిస్తారా...లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఎవరు ఎవరిని నమ్మాలో తెలీక కార్యకర్తల్లోనూ గందరగోళం నెలకొంది. ఈ నియోజక వర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి ఆశలు పెట్టుకున్నారు. ఆయనకు ఈ నియోజక వర్గం కంచుకోటగానే ఉండేది. కానీ వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి జనసేనలో చేరిన పంచకర్ల ఊహించినట్టుగానే పెందుర్తి సీటును ఖాయపరచుకున్నారు. కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచే సమయానికి సొంత పార్టీలోని సీనియర్ నేత టి. శివ శంకర్ అనుచరగణం నుంచి సానుకూల పవనాలు రాకపోవడంతో పంచకర్ల శిబిరంలో ఆందోళన పెరుగుతోంది. మరో పక్క టీడీపీ నేత బండారు నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం, ఆయన అనుచరగణం కూడా దూరంగా ఉండడంతో ఈ ఎన్నికల్లో గెలిచి వచ్చేదెలా అన్నది పంచకర్లకు భయం పట్టుకుంది. ఎవరికి వారే అలక పాన్పు దిగకపోవడంతో పంచకర్ల శిబిరంలో ఆందోళన పెల్లుబుకుతోంది.

**ఎలమంచిలి ...ఏ మనిపిస్తోంది...!**

ఎలమంచిలి నియోజక వర్గంలో టీడీపీ–జనసేన కూటమి అభ్యర్థిగా సుందరపు విజయ్‌కుమార్ సీటు దక్కించుకున్నారు. జనసేన అంటే ఒంటి కాలిపై లేచి సమాధానం చెప్పే విజయ్‌కుమార్ పట్ల పార్టీ నుంచి వ్యతిరేకత లేకపోయినప్పటికీ అక్కడ టీడీపీ శ్రేణులతో మాత్రం పెద్ద చిక్కే వచ్చి పడింది. సుధీర్ఘ కాలంగా టీడీపీ నేత ప్రగఢ నాగేశ్వరరావు టీడీపీ టికెట్ ఆశిస్తున్నారు. స్థానికంగా పెద్ద తలకాయలు ఉన్నప్పటికీ వారిని కాదని నాగేశ్వరరావు ఆశలు పెట్టుకున్నా కూటమిలో భాగంగా విజయ్ కుమార్‌ను సీటు వరించింది. ఇప్పుడు నాగేశ్వరరావు వర్గం దూరంగా ఉండడంతో ఏం చేయాలో తెలీక నానా పాట్లు పడుతున్నారు.

## 'దక్షిణ' జనసేనలో డిష్యూం.. డిష్యూం..!

**మొదటిపేజీ తరువాయి**

మూగి శ్రీనివాసరావు, 39వ వార్డు కార్పొరేటర్ సాధిక్‌లు మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. మూడు రోజులు వంశీకృష్ణకు వ్యతిరేకంగా వివిధ రూపాల్లో సాధిక్, మూగి శ్రీనివాసరావు వర్గాలు నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయి. తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన నాయకత్వం ప్రకటించిందంటూ వంశీకృష్ణ తన ప్రచారాన్ని ముమ్మరం చేసుకున్నారు. దక్షిణంలో పార్టీ కార్యాలయం కూడా తెరిచారు. అయితే వంశీకృష్ణ అభ్యర్థిత్వం పూర్తిస్థాయిలో ఖరారు కాలేదని, స్థానికులకే జనసేన దక్షిణం టిక్కెట్ ఇవ్వాలంటూ కార్పొరేటర్ సాధిక్ చెబుతూ వస్తున్నారు. రెండ్రోజుల క్రితం మీడియా సమావేశం కూడా నిర్వహించి మూగి శ్రీనివాసరావుతో పాటు సాధిక్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం జ్ఞానాపురంలోని సాధిక్ వర్గం, వంశీకృష్ణ వర్గం వాదోపవాదాలు చేసుకున్నాయి. కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరినొకరు దూషించుకున్నారు. కొందరు చేయి చేసుకున్నారు.

**తోపులాటలతో ఉద్రిక్త వాతావరణం!**

కార్పొరేటర్ సాధిక్ వర్గీయులు, వంశీకృష్ణ వర్గీయులు, జనసేన నేత శివప్రసాద్ మధ్య వాగ్వాదంతో ప్రారంభమై... తోపులాట వరకు చేరింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం సీటును జనసేన పార్టీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదని సాధిక్ వర్గీయులు ఆరోపించారు. ఈ సీటును సాధిక్‌కే కేటాయించాలంటూ కొన్ని రోజులుగా ఆయన వర్గీయులు నిరసన కొనసాగించారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, పార్టీ అధిష్టానంతో మాట్లాడాలని, రోడ్లమీద ఆందోళన చేయడం సరైంది కాదంటూ సాధిక్ వర్గంతో వంశీ వర్గీయులు కూడా వాగ్వాదానికి దిగారు.

**అసలు ఏమి జరిగింది!**

దక్షిణ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశీకృష్ణ తిరగుతుండడాన్ని సాధిక్ వర్గం తొలి నుంచీ ఆక్షేపిస్తోంది. 39వ వార్డు పరిధి, లక్ష్మీటాకీస్ వద్ద ఇటీవల జనసేన నేత నాగేంద్రబాబు ప్రారంభించిన పార్టీ కార్యాలయం పరిసర ప్రాంతంలో సాధిక్ వర్గీయులు నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే దక్షిణ నియోజకవర్గ పరిధిలో రెండ్రోజుల క్రితం వంశీకృష్ణ కూడా తన కార్యాలయాన్ని ప్రారంభించారు. స్థానికులకే పార్టీ టిక్కెట్ ఇవ్వాలంటూ మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలను మూగి శ్రీనివాసరావు, సాధిక్ వర్గం చేపట్టింది. బుధవారం మధ్యాహ్నం వాగ్వాదానికి దిగిన కొందరిపై వంశీకృష్ణ ఒత్తిడితో ఆయన మనుషులు బెదిరింపులు, కొట్లాటకు దిగారంటూ పోలీసులకు సమాచారం కూడా అందింది. ఈ క్రమంలో దుర్గాలమ్మ గుడి సమీపంలో కొంతమంది వంశీకృష్ణ ఫొటోల్ని దగ్ధం చేశారని కూడా తేలింది. జ్ఞానాపురంలో మరోచోట గొర్రెకు వంశీ ఫొటో వేలాడి దీసి ఊరేగించారని, వంశీని టీడీపీ, జనసేన బలిపశువును చేశాయంటూ నినాదాలు మిన్నంటాయి. దీంతో బుధవారం మళ్లీ సాధిక్, వంశీ వర్గాల మధ్య వాదులాట ప్రారంభం కావడం చర్చనీయాంశమైంది. అదే సమయంలో తన పార్టీ కార్యాలయం వద్ద అనుయాయులతో నిరసనకు దిగేందుకు సాధిక్ సిద్ధమయ్యారని తెలుసుకున్న వంశీకృష్ణ కూడా తన మనుషుల్ని పంపించి హడావుడి చేశారంటూ ఇరు వర్గాలూ వాగ్వాదానికి దిగాయి.

## లక్కీ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన సినీనటి అనసూయ



పాయకరావుపేట, మార్చ్ 20, మేజర్ న్యూస్: పాయకరావుపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్ ను బుధవారం ప్రముఖ సినీనటి అనసూయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపింగ్ మాల్ యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 9 బ్రాంచ్‌లు ఉండగా పాయకరావుపేట బ్రాంచ్ పదోదని తెలిపారు. నాణ్యమైన బట్టలు అతి తక్కువ ధరల్లో ప్రజలకు అందిస్తున్న లక్కీ షాపింగ్ మాల్ ఇకనుంచి తుని పాయకరావుపేట వాసులకు అందుబాటులో ఉండడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని బ్రాంచ్లు ఓపెన్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## దేవుని సన్నిధిలో అవంతి



భీమునిపట్నం, మార్చి 20, మేజర్ న్యూస్ : దేశంలోనే అత్యంత పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తిరుమల తిరుపతి దేవస్థానంలో

కొలువైన ఏడుకొండలు వాడైన శ్రీ వెంకటేశ్వర స్వామీ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి అవంతి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అవంతి కి ఘన స్వాగతం పలికి స్వామి వారి ప్రసాదం అందించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య పూజలో పాల్గొని కుటుంబ సమేతంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకొన్నారు.

## అవంతి గెలుపుపై నిర్లక్ష్యం వద్దు..
## జయం లక్ష్యమే ముద్దు



పద్మనాభం, మార్చి 20, మేజర్ న్యూస్: భీమునిపట్నం అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు గెలుపుపై నిర్లక్ష్యం వీడి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి పనిచేయాలని నియోజకవర్గ ఇన్ చార్జి ముత్తంశెట్టి మహేష్ అన్నారు. పద్మనాభం జంక్షనులో ఉన్న వైసీపీ కార్యాలయంలో బుదవారం మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల పోలింగ్ సమయం చాలా ఉందని నిర్లక్ష్యం పడకుండా ఇప్పటినుండే అవంతి విజయానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అవంతి గెలుపుపై ఆయన నాయకులకు ,కార్య కర్తలకు దిశదశ నిర్దేశించారు. అవంతి ఐదు సంవత్సరాల పాటు గ్రామాలు, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలా కష్టపడ్డారని ఆయన అన్నారు. ఇపుడు అందరూ రెండు నెలలపాటు కష్టపడి అవంతిని గెలిపించాలని ఆయన కోంారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు,సర్పంచ్ లు మురళీరాజు, సూర్యనారాయణ, ఎంపీటీసీ సూరప్పడు ,యూత్ అధ్యక్షడు సత్యన్నారాయణ నాయకులు బంగారప్పడు,మరగడ అప్పారావు, శివరామకృష్ణ, పద్మనాభం,సన్యాసినాయుడు, బోలె అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఏక్యూజె కాలేజీ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యతపై ర్యాలీ




ఆనందపురం, మార్చి 20, మేజర్‌న్యూస్ : ఓటరు చైతన్య కార్యక్రమం,ఆనందపురం మండలంపరిధిలో గలటఏ క్యూజే కాలేజ్ నందు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజున దత్తత గ్రామమైన పాలవలస నందు. ఓటరు చైతన్యం, ఓటు యొక్క శక్తి ప్రజాస్వామ్యంలో, ఓటు ప్రాముఖ్యత. గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమము ఎన్ఎస్ఎస్పిఓ పవన్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆటోమోటివ్ జాయింట్ వెంచర్




విశాఖపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్: 2024 వ్యూహాత్మక సహకారం కోసం జె ఎస్ డబ్ల్యు ఎం జి మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యాపార వ్యూహాన్ని ఆవిష్కరించారని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ జాయింట్ వెంచర్ భారతదేశం యొక్క వేగంగా రూపాంతరం చెందుతున్న ఆటోమోటివ్ ల్యాండ్స్కేప్లో అభివృద్ధి చెందుతున్న సమృద్ధిగా ఉన్న అవకాశాలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని జె ఎస్ డబ్ల్యు ఎం జి మోటార్ ఇండియా తన వ్యాపార ప్రయత్నాలలో అత్యాధునిక ఆవిష్కరణలను ఏకీకృతం చేయడం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడం, గణనీయమైన ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం కస్టమర్ సంతృప్తిపై బలమైన ప్రాధాన్యతతో తెలివైన, స్థిరమైన ఉత్పత్తులను అందించడం కోసం అంకితం చేయబడిందన్నారు. సంస్థ యొక్క వ్యాపార రోడ్ మ్యాప్ విస్తృతమైన స్థానికీకరణ ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా స్థితిస్థాపకమైన ఆటోమోటివ్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తుందన్నారు భారతదేశంలో భారీ–స్థాయి తయారీలో జె ఎస్ డబ్ల్యు గ్రూప్ యొక్క విస్తృతమైన అనుభవంతో సైక్ మోటార్ యొక్క ఆటోమోటివ్ నైపుణ్యం సాంకేతిక నైపుణ్యాన్ని కలపడం జాయింట్ వెంచర్ యొక్క బలమన్నారు కస్టమర్ల విభిన్న ప్రాధాన్యతలు అవసరాలను తీర్చడానికి తన వాహన పోర్ట్ఫోలియోను వైవిధ్యపరిచేటప్పుడు స్మార్ట్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ వెహికల్ పర్యావరణ వ్యవస్థను స్థాపించాలని కంపెని లక్ష్యంగా పెట్టుకుందన్నారు . ఈ పండుగ సీజన్ నుండి ప్రతి మూడు నుండి ఆరు నెలలకు ఒక కొత్త లాంచ్ వేగవంతమైన ఉత్పత్తి, న్యూ ఎనర్జీ వెహికల్స్ పై దృష్టి సారిస్తుందన్నారు

# సూర్య శ్రీకాకుళం

## 12 నెలల చిన్నారికి ఎస్డీపీ అందించిన నారీమణి

**- అర్థ శతకానికి చేరువలో రక్త దాత**
**- పది మంది ప్రాణాలు కాపాడటమే నా ధ్యేయం**
**- సుప్రజ రౌత్**



**శ్రీకాకుళం, మార్చి 20, మేజర్‌న్యూస్:** పది మంది ప్రాణాలు కాపాడటమే నా ధ్యేయమని ఇప్పటివరకు నలభై ఏడు సార్లు రక్తదానం చేసిన సుప్రజ రౌత్ బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం శాఖ కార్యాలయంలో అన్నారు. స్థానిక ఏ-వన్ వైద్యశాలలో 12 నెలల చిన్నారికు అత్యవసరంగా ఓ పాజిటివ్ సింగల్ డోనర్ ప్లేటిలెట్స్ అవసరమవ్వగా, విషయం తెలుసుకున్న మదర్స్ లవ్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుప్రజ తన అమూల్యమైన ఎస్డీపీ దానంతో చిన్నారి ప్రాణాలు కాపాడింది. ఇప్పటి వరకు తన రక్తాన్ని నలభై ఆరుసార్లు చిందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడటంలో తనవంతు పాత్ర పోషించి అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించి గౌరవ సత్కారాన్ని అందించారు. సుప్రజ మాట్లాడుతూ సమాజానికి నా వంతు సాయం అందిస్తానని, అపోహాలు వీడి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని, నాకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు చిన్మయ రావు, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ వైద్యులు డా. జీఆర్. శ్రీకాంత్, ఆయిషా బేగం, గుణాకర్, అనంతపల్లి నర్సింగరావు, ప్రతినిధులు బి.సతీష్, సభ్యులు నంది. ఉమా శంకర్, పవన్ కుమార్, జగదీష్, ఐ టెక్నీషియన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సత్యవరంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే నేడు రక్తదాన శిబిరం



**నరసన్నపేట, మార్చి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులచే సత్యావారం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ శిబిరం మూడవ రోజు ఓడిఎఫ్ ప్రోగ్రాం మరియు పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓడిఎఫ్ ప్రోగ్రాం గురించి వాలంటీర్లకు అవగాహన సదస్సును ప్రిన్సిపల్ ఎం.ప్రసాద్ రావు, పి .ఓ పాగోటి మోహన్ రావు నిర్వహించారు అనంతరం ఓడిఎఫ్ ప్రోగ్రాం పైవాలంటీర్లతో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. గురువారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మోక్ష బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు తెలియజేశారు.

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఆశీర్వదించండి



**ఆముదాలవలస/పొందూరు, మార్చి 20, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ధరిలో ఉంటున్నారని ఒటర్లు ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ కోరారు. బుధవారం పొందూరు మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల కంటే మెరుగైన పాలనందించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమ అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలు అందరికీ మతాలకు కులాలకతీతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సలముఖంగా హామీ ఇచ్చారు. ఈయన వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్ పర్సన్ సువ్వారి సువర్ణ, సువ్వారి డిల్లేశ్వరరావు, వండాన అప్పన్న, పొందూరు మాజీ సర్పంచ్ కోరుకొండ సాయికుమార్, పోతుల సూర్యారావు, పైడి విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి గడ్డివాము దగ్ధం



**నరసన్నపేట, మార్చి 20, మేజర్‌న్యూస్:** నర్సంపేట మండలం తామర పల్లి గ్రామంలో దాసరి రోహిణి చెందిన రెండు ఎకరాల గడ్డి కుప్పలు బుధవారం ఉదయం పిడుగు పడి దగ్ధమయ్యాయి. ఉద యం నుండి ఉరుములు మెరుపుల తో పాటు పిడుగులు కూడా పడటంతో ఈ సంఘటన జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలని అదుపులోకి తీసుకొచ్చారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లలో ఏర్పాట్లు త్వరగా చేపట్టాలి

**- ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి మనజీ జిలాని సమూన్**



**ఇచ్ఛాపురం/ సోంపేట, మార్చి 20, మేజర్‌న్యూస్:** డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూహం ఆదేశించారు. బుధవారం ఇచ్ఛాపురం పట్టణంలోని సాధారణ ఎన్నికల కోసం నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇచ్ఛాపురం పురుషోత్తం పురం చెక్ పోస్ట్ పరిశీలన, అలాగే దసన్న పేట జంక్షన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు మాక్ డ్రిల్ లో పాల్గొన్నారు. అనంతరం సోంపేట డిగ్రీ కాలేజ్ నందు గల స్ట్రాంగ్ రూం సందర్శించి సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఈవీఎంలు , స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఏర్పాట్లను ఆయా అధికారులంతా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం ఏర్పాట్ల విషయమై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతపరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తాసిల్దార్లు, ఎన్నికలు విధులకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత




**నరసన్నపేట, మార్చి 20, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని నరసన్నపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జేవిఎస్ఎస్ రామ్మోహన్రావు విజ్ఞప్తి చేశారు. ఓటర్లను అవగాహన కల్పించే ప్రక్రియలో భాగంగా నరసన్నపేట పట్టణం ప్రధాన రహదారిలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరము ఓటరు ప్రతిజ్ఞను చేసి, రానున్న సాధారణ ఎన్నికలలో ఓటు హక్కును అందరూ పౌరులు వినియోగించుకోవాలని ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో బాధ్యతాయుతంగా ఓటును వినియోగించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన ర్యాలీ నరసన్నపేట రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎంపీ కాన్వాయ్‌ను తనిఖీ చేసిన పోలీసులు



**పలాస, మార్చి 20, మేజర్‌న్యూస్:** పలాస మండలం లక్ష్మీపురం బ్రిడ్జి వద్ద గౌతు శిరీష , ఎంపీ రామ్మోహన్ నాయుడు కాన్వాయ్ ఆపి తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ కోడ్ అమలు లో భాగంగా తనిఖీ చేస్తున్నామని శిరీష , రామ్మోహన్ నాయుడు చెప్పిన పోలీసులు తనిఖీలకు సహకరించిన శిరీష, రాంమోహన్ నాయుడు కాన్వాయ్ లో ఉన్న కార్లన్నింటినీ తనిఖీ చేసిన పోలీసులు కాన్వాయ్ లో కోడ్ కు విరుద్ధంగా ఏమీ లేదని నిర్ధారించిన పోలీసులు. అక్కడినుంచి కాన్వాయ్ ముందు సాగింది.

సూర్య
పార్వతీపురం

# రాష్ట్రంలో సైకో పాలన పోవాలి

**- ఎమ్మెల్యే అరాచక పాలనకు స్వస్తి**
**- వైసీపీ నుంచి భారీగా తెదేపాలోకి**
**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల**



**పార్వతీపురం రూరల్, మార్చి 20, మేజర్‌న్యూస్:** మహిళలు మరింత చైతన్యవతులై రాష్ట్రంలోని జగన్ సైకో పాలనను పారద్రోలాలని, అలాగే నియోజకవర్గంలో అరాచక రౌడీ పాలనను సాగిస్తున్న ఎమ్మెల్యే జోగారావుకు తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోనల విజయ్ చంద్ర అన్నారు. పట్టణంలోని జగన్నాధపురం లో ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా అనేకమంది వైసిపి కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. బుధవారం ఈ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీ నాయకులు ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ సైకోల మారి అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం బటన్ నొక్కడంపైనే దృష్టి పెట్టారు తప్ప ప్రజల యోగిక్షామాలపై కాదని ఆరోపించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అరాచకానికి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఐదు కొట్లా రూపాయలతో ఏ విధంగా ఇల్లు కట్టావో, అలాగే తన చేతి సొమ్ము పంచినట్లు మహిళలకు చీరలు, నగదు నీకు ఎలా వస్తున్నా యో ...? ప్రశాంతమైన పార్వతీపురంలో నువ్వు సాగించిన భూదందా, రాజకీయ రౌడీయిజం, అవినీతిపై తమ ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఛార్జ్ షీట్ వేస్తామని అన్నారు. జగన్నాధపురం ప్రజలు తెలుగుదేశం కుటుంబ సభ్యులని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జంజావతి తోపాటు మున్సిపాలిటీ తాగునీరు సమస్యను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా విజయచంద్ర హామీ ఇచ్చారు. మహిళలు చైతన్యవంతులైతే జగన్ను ఇంటికి పంపించడం తధ్యమని రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మహిళలు తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వానికి ఉన్నంత అండగా నిలబడాలని మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీష్ కోరారు. తమ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని ఇప్పుడు వైసీపీ పాలనలో అభివృద్ధి అటుకెక్కిందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపూడి శ్రీదేవి ఆక్షేపించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, గొట్ట వెంకట్ నాయుడు, ఆ పార్టీ నాయకులతో పాటు భాజపా మన్యం జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసు, తెదేపా నాయకులు కృష్ణ మోహన్ ,వెంకటేష్, రెడ్డి రవి, అలాగే జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కారానికి కృషి

**అరుకు పార్లమెంటు బిసి సెల్ టిడిపి అధికార ప్రతినిధి సత్తిబాబు**



**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** గిరిజనుల సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అరకు పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు) వెల్లడించారు. ఈమేరకు మండల పరిధిలోని చిలకాం గ్రామంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన గిరిజన ఐక్యవేదిక ప్రతినిధులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకు రావడం జరిగిందని సత్తిబాబు తెలిపారు. ఈమేరకు గిరిజనుల అభివృద్ధికి అవసరమైన నివేదికలు తయారు చేసి భారతీ య జనతా పార్టీ ప్రతినిధి ,అరకు పార్లమెంటు లోక్ సభ మాజీ సభ్యురాలు కొత్తపల్లి గీతకు అందజేయ నున్నామని బుదవారం తనను కలిసిన విలేకరులకు వివ రించారు. రాష్ట్ర ఆదివాసి సంఘం కార్యదర్శి బి రామారావు, గిరిజనా భ్యుదయ సంఘము ప్రతినిదులు ఆరిక చంద్రశేఖర్, కోలక గౌరమ్మ బిజె పి కార్యదర్శి మని భూషణ రావు, గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దు క్క సీతారాంతో పాటు పలువురు ప్రతినిధులు సత్యనారా యణను కలిసిన వారిలో ఉన్నారు.

# రేపటి నుండిరామమందిర పున: ప్రతిష్ట మహోత్సవములు

**రావుపల్లి పెద్దవీదిలో రామమందిర ప్రతిష్ట మహొత్సవములు**



**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని పెద్ద వీధిలో శ్రీసీతారామమందిర పున:ప్రతిష్ట మహొత్సవ ములను ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీవరకు ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఈమేరకు 22వతేదీన ఉదయం దేవతా విగ్రహములతో గ్రామ ప్రదక్షిణ, విగ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగ వ్యా రాధన, అఖండదీపా రాధన, మండల మండపారా ధనలు, జలాధివాసము అగ్ని ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమంలు నిర్వహించ నున్నారు. అదే విధంగా 23వ తేదీన ప్రాత: కాల మండప అర్చన ఔపాస నాలు, కుంకు మార్చనలు, గోపూజ, సూర్య నమస్కారములు, క్షీరాది వాసములు, తదితర పూజా కార్యక్రమా లు నిర్వ హించడం జరుగు తుందని కమిటీ సభ్యులు తెలిపారు. 23వ తేదీన ప్రాత: కాల మండప అర్చన ఔపాసనలు, జయాది హొమములు, యంత్ర స్థాపనలు, విగ్రహ ప్రతిష్టలు తదితర పూజా కార్యక్రమాలు జరుగు తాయన్నారు. శ్రీ సీతా రామమందిర పునః ప్రతిష్ట మహొత్సవంలు గ్రామ పురోహితులు బంకుపల్లి కృష్ణ మూర్తి శర్మ, బంకుపల్లి సూర్యనారా యణశర్మ సంపూర్ణ పర్యవేక్షణలో అదే విధంగా తెలుగు పండితులు, పురాణవాచస్పతి, పుంభావసరస్వ తి బంకుపల్లి లక్ష్మీనారాయణశర్మ, మహమిడి ప్రసాద్ శర్మ తదితరుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరగనున్నా యి. అలాగే 24వ తేది మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమమును నిర్వహించను న్నామన్నారు. శ్రీరామ మందిర ప్రతిష్టా మహొత్సవములు సంద ర్భముగా పలు సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించ నున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదా లు స్వీకరించాలని కోరారు.

## మరుపెంటలో రుత్వికులకు

# ఘనంగా సన్మానం

**శాలువలు కప్పి సన్మానించిన ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ బాపూజీనా యుడులు**



**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో బుధవారం శ్రీఅభ యాంజనేయ స్వామి ఆలయ ఏకాహ్నిక ప్రతిష్ట మహొత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రుత్వికు లకు ఘనంగా సన్మానించారు. ఈమేరకు గ్రామ పురోహితులు అంపోలు శ్రీనివాసరావుశర్మతో పాటు, రేజేటి నిరంజన్ కుమార్, రేజేటి వెంకట రమేష్, మహమిడి సురేష్ కుమార్ శర్మ, పొందూరు బాలవెంకటసాయి శర్మలకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మ న్ మరిశర్ల బాపూజీనా యుడుతో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల శాలువలు కప్పి ఘనంగా సన్మానించా రు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గంట శంకర్రావు, గంట రామినాయుడు, దొగ్గ ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు

**- అరకు బీసీ సెల్ టిడిపి అధికార ప్రతినిధి సత్తిబాబు వెల్లడి**
**- మాజీ ఎంపీ కొత్తపల్లి గీత సహకారంతో ఏర్పాటు**



**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** ప్రస్తుత వేసవి కాలంలో పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలోని 15 మండలాల్లో చలివేంద్రా లను ఏర్పాటు చేయడం జరుగుతోందని అరుకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు) వెల్లడించారు. ఈ మేరకు మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. అరకు మాజీ పార్లమెంట్ సభ్యులు కొత్త పల్లి గీత సహకా రంతో ఈచలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సత్తిబాబు తెలి పారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరుగు తుండడంతో ప్రజల సౌక ర్యార్థం బస్సు షెల్టర్లు వద్ద, ప్రధాన రహదారుల పరిధిలో ఈచలివేంద్రా లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. చలివేంద్రాలు ఏర్పాటువల్ల ప్రయా ణికులకు త్రాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు.

## రాజకీయలకు సంబంధం లేనివారికి ఖండువా కప్పే నీచ సంస్కృతి మానుకోవాలి



రావికమతం మార్చి 20 మేజర్ న్యూస్: రాజకీయాలకు సంబంధం లేని వారికి ఖండువా కప్పే నీచ సంస్కృతి వైఎస్ఆర్సిపి నాయకులు మానుకోవాలని గుడ్డిప తెలుగుదేశం నాయకులు హితవు పలికారు. చోడవరం నియోజకవర్గం టిడిపి సీటును కాపులకు ఇవ్వనందుకు నిరసనగా గుడ్డిప గ్రామము నుంచి 20 కుటుంబాల తెలుగుదేశం కార్యకర్తలు వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారని సోషల్ మీడియాలో ప్రచారం చేయించుకోవడం పట్ల టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నుంచి వైయస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారని ప్రచారం చేసుకుంటున్నా వ్యక్తులు గుడ్డిప గ్రామానికి సంబంధించిన వారు కాదని, మరొక ముగ్గురు వ్యక్తులు ఏనాడు ఇ గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు లో పాల్గొలేదని తెలిపారు

## ప్రాధాన్యతా రంగాలపై బ్యాంకులు దృష్టి పెట్టాలి

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి20 , మేజర్ న్యూస్: జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే బ్యాంకులు వ్యవసాయం, చిన్నపరిశ్రమలు, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై మరింత దృష్ఠి సారించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన డి.సి.సి., డి.ఎల్.ఆర్.సి మూడవ త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం ప్రధాన రంగంగా వుందని, కాబట్టి వ్యవసాయం అనుబంధ రంగాలకు స్వల్పకాలిక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలన్నారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతుల కు రుణాలు మంజూరు చేసి బ్యాంకర్లు లక్ష్యాలను సాధించాలని, ఏమైనా సమస్యలుంటే జిల్లా అధికారులతో కలసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి పి.నరేష్, నాబార్డ్ డిడియం సమంత్ కుమార్ మెప్మా పి.డి. ఎన్.సరోజిని కె.వి.ఐ.బి. ఏ.డి., వి.పద్మ, ఎపిటిడ్కో డిఈఈ బి.సంధ్య, పశు సంవర్ధక శాఖ టెక్నికల్ అధికారి పి.భానుబాబు, మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్,ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకారరావు, డిఐసి ఏడి జి.జోగినాధ్, డి.సి.సి.బి. సి.ఈ.ఓ. డివియస్ వర్మ, ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెమ్-2024 వర్క్‌షాప్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



పరవాడ మార్చి 20 మేజర్ న్యూస్ సింహాద్రి ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ నిద్రతో చేపట్టపోయే కార్యక్రమాలలో భాగంగా ప్రాజెక్ట్‌లో భాగంగా, బాలికా సాధికారత మిషన్-2024 వర్క్‌షాప్ మొదటి కార్యాచరణ సింహాద్రి ఎన్టిపిసిలోని దీపాంజలినగర్‌లోని జీవన్ రేఖ హాస్పిటల్‌లో ప్రారంభమైంది. పరవాడ మండలానికి చెందిన 5వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలతో వర్క్‌షాప్ ప్రారంభించారు. ఇందులో100 మందికి పైగా బాలికలు ఇప్పటికే వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన సూచనలు సలహోలు మంత్రులను అందజేశారు.అవసరమైన విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అవసరమైన ఆరోగ్య సంరక్షణ సహాయాన్ని అందజేసేలా తనిఖీ సమయంలో ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి ఎన్టీపీసీ సిఎస్సార్ అధికారులు , జీవన రేఖ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణకు మారు పేరు శోభన్ బాబు

### - మేయర్ హరి వెంకట కుమారీ



**విశాఖపట్నం, మార్చి 20 మేజర్‌న్యూస్::**ప్రముఖ సినీ హీరో దివంగత శోభన్ బాబు 16 వ వర్ధంతి కార్యక్రమం సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగింది. డాబాగార్డెన్స్‌వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ ఎదురుగా శోభన్ బాబు విగ్రహం వద్ద బుధవారం మహా అన్న దానం కార్యక్రమం జరిగింది. మేయర్ హరి వెంకట కుమారి , సింహాచలం దేవస్థానం ధర్మ కర్త ల మండలి సభ్యుడు, సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌరవ సలహాదారు గంట్ల శ్రీను బాబు ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ, శోభన్ బాబు ఫ్యామిలీ చిత్రాల నటుడు, అన్ని రకాల పాత్రలు పోషించారు అని గుర్తు చేశారు. ఆయన క్రమ శిక్షణకు మారు పేరు. సినిమాల ద్వారా వచ్చిన డబ్బులు రియల్ ఎస్టేట్ లో పెట్టు బడులు పెట్టాలి అన్న శోభన్ బాబు సూచన తో నటులు చంద్ర మోహన్, మురళి మోహన్, జయ సుధ వంటి వారు ఆర్థికంగా స్థిర పడ్డారు అని గుర్తు చేశారు. శ్రీను బాబు మాట్లాడుతూ, ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబు కి దేశ విదేశాల్లో అభిమానులు వున్నారు. వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులకు స్ఫూర్తి గా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ గత డిసెంబర్ లో జరిగిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఎం నలుమూలల నుంచి అభిమానులు తరలి వచ్చారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిటీవైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌర వాద్యక్షుడు మువ్వల పోలా రావు , అద్యక్షుడు కోడూరి కనక రాజు, కార్య దర్శి నాగ రాజు, కార్య నిర్వాహక కార్య దర్శి కే.శోభన్ బాబు, సంఘం సీనియర్ సభ్యుడు దశ పల్లా ప్రసాద్, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

# ప్రతిభ గల పోలీస్ సిబ్బందికి ప్రశంస, నగదు రివార్డులు

అనకాపల్లి, మార్చి 20, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా సబ్బవరం పి.ఎస్ క్రైమ్ నెంబర్:82/24 గంజాయి కేసులో పోలీస్ సిబ్బంది పి.సి:2008, పి.పరదేశి నాయుడు, హెచ్.జీ:557 జె.నాగేశ్వరరావులు విధులు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తూ, పోలీసులను చూసి అనుమానితులు తప్పించుకునే క్రమంలో ఎంతో చాకచక్యంతో ఆటోను నిలువరించి, తనిఖీ చేయగా (16 ప్యాకెట్లు) 32.980 కేజీల గంజాయి లభ్యమయింది. చింతపల్లి నుండి సబ్బవరం మీదుగా తుని కి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని, ఒక ఆటో, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ మురళి కృష్ణ ప్రశంసంచి, నగదు రివార్డులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు స్టాటిక్ చెక్ పోస్ట్ లు, డైనమిక్ చెక్ పోస్ట్ లు, గస్తీ పోలీస్ సిబ్బంది ముమ్మర తనిఖీలు నిర్వహించి అక్రమ గంజాయి, నాటు సారా, మద్యం రవాణా అరికట్టాలని, నగదు ఇతర ఉచిత కానుకలు పంపిణీ నిరోధించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు



# వైఎస్సార్‌సీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం ప్రారంభం

### కసింకోట మండలం ఏఎస్ పేటలో తొలిరోజు ప్రచారం.



అనకాపల్లి, మార్చి 20, మేజర్ న్యూస్: ఈసారి కూడా ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలోని కసింకోట మండలం తన స్వగ్రామమైన ఏఎస్ పేటలో బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా భరత్ కుమార్ ఇంటింటి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దీనికి ముందు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆయన తన సతీమణి నివేదితతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార కరపత్రాలు స్వామి వారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిరభించారు. అనంతరం భరత్ కుమార్ తన చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. గడప గడపకు వెళ్లిన భరత్ కుమార్ కు స్థానిక మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికి నీరాజనాలు పట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలను, ఆశయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని భరత్ కుమార్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ప్రతిపక్షాల బూటకపు మాటలు నమ్మవద్దని తెలిపారు. ప్రజా సంక్షేమం వైసీపీ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరాలన్నారు. మీ అందరి ఆశీస్సులు, ప్రేమాభిమానాలు, దీవెనలు శ్రీరామరక్షగా తన వెంట ఉంటే వైసీపీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెడతానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే అనకాపల్లిని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానని వెల్లడించారు. నియోజకవర్గంలో సాఫ్ట్వేర్ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పేర్కొన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. ప్రజలు ఆయనకు నిండు మనసుతో ఆశీర్వాదాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ కసింకోట మండల శాఖ అధ్యక్షుడు మలసాల కిషోర్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నాతవరం మండలం నుండి వైసీపీలో భారీ చేరికలు



నర్సీపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని నాతవరం మండలం ఎం.బి పట్నం, ఏ శరభవరం గ్రామాల నుండి 50 కుటుంబాలు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సమక్షంలో బుధవారం వైసీపీ పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పెద్ద బొడ్డేపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం బి పట్నం వైసిపి నాయకుడు అడిగర్ల నాయుడు బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.బి పట్నం 9వ వార్డు పంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని, అదే వార్డు నుండి 30 కుటుంబాలు, ఏ శరభవరం గ్రామం నుండి 20 కుటుంబాలు వైసీపీలో చేరాయని నాయుడు బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాతవరం మండలం నుండి 50 కుటుంబాలు ఇతర పార్టీలను వీడి వైసీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని నేటి నుండి ప్రతిరోజు పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. మరో 30 గ్రామాల నుండి ఇతర పార్టీలకు చెందినవారు వైసీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం మేము ఆలోచించడం లేదని, గత ఎన్నికల కంటే భారీ మెజారిటీ తెచ్చుకోవాలనే ఉద్దేశంతో పని చేస్తున్నామన్నారు. ఎన్నికలలో నర్సీపట్నం నుండి 30 వేల మెజారిటీతో తాను గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని, అందుకే ప్రజలు ఇంతగా మమ్మల్ని ఆదరిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరలా కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, నాతవరం నాయకులు పైల సునీల్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిన్న జనసేన నేడు టీడీపీ గూటూరుకు ఆహ్వానం



పాయకరావుపేట, మార్చి 20, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ నుంచి ఇటీవలే సస్పెన్షన్ కు గురైన వైసీపీ నాయకుడు గూటూరు శ్రీనివాసరావును జనసేన, టీడీపీ నేతలు వేర్వేరుగా కలిసి.. తమ పార్టీలోకి ఆహ్వానం పలికారు. మంగళవారం జనసేన సీనియర్ నాయకుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీలోకి రావాలని ఆహ్వానించగా, బుధవారం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత గూటూరు శ్రీనును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి టిడిపి పార్టీలో చేరాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,టిడిపి సీనియర్ నాయకుడు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు,మాజీ పట్టణ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు,యాళ్ళ సన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



నర్సీపట్నం, మార్చి 20, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ 12వ వార్డు పెద్ద బొడ్డేపల్లిలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే పెట్ల ఉమ శంకర్ గణేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు టిడిపి కార్యకర్తలు వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిని చూసి అనేక మంది వైసీపీ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో ఆలోచించి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో అవినీతికి ఆస్కారం లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులను అభివృద్ధి చేశామని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు వేసామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని మరొక్కసారి ఆదరించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైసీపీ నాయకులు, మహిళా నాయకులు, పాల్గొన్నారు

## వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం ప్రారంభం



పాయకరావుపేట, మార్చి 20, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌సిపి నూతన కార్యాలయాన్ని బుధవారం అనకాపల్లి ఎంపీ బిశెట్టి సత్యవతి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల ధ్యక్షుడు చిక్కాల రామారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పీటిసి లంక సూర్యనారాయణ,దనిశెట్టి బాబురావు,ఉప సర్పంచ్ జగతా శ్రీను,పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి బాబి, ఇసరపు తాతారావు,దేవవరపు రాజేష్ ఖన్నా,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారుకు పెందుర్తి సీట్ కేటాయించాలి అంటూ కొనసాగుతున్న ఆందోళన



పరవాడ, మార్చి 20, మేజర్ న్యూస్ పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తిని ప్రకటించాలి అంటూ నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తలు చేస్తున్న ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం బండారు కు పెందుర్తి ఎమ్మెల్యే సీటు ఇవ్వాలి అంటూ టిడిపి నాయకులు ,కార్యకర్తలు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలా ఉన్న బండారును సీటు ఇవ్వకుండా అవమానించడం ఘోరమైన విషయమని అన్నారు. వెంటనే తమ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బండారుకు పెందుర్తి ఎమ్మెల్యే సీటు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని తా మంతా కోరుకుంటున్నామని అన్నారు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ,మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న,తెలుగుదేశం పార్టీ నాయకులు కొండలరావు, రామకృష్ణ రాజు, అక్కునాయుడు, అభి నాయుడు ,పైలబుజ్జి మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రావికమతం లో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లు

రావికమతం మార్చి 20 మేజర్ న్యూస్: ఇ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే రాజకీయ పార్టీల కు చెక్ పెట్టేందుకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లు పనిచేస్తున్నాయని తాసిల్దార్ రమణారావు తెలిపారు.బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రావికంతం కేంద్రంగా ఒకటి, కొత్తకోట కేంద్రంగా మరొకటి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు ఈ బృందంలో ఫోటోగ్రాఫర్ తో సహా ముగ్గురు అధికారులు ఉంటారని వివరించారు.మద్యం, నగదు, బహుమతులు పంపిణీ చేసే నాయకులపై కేసులు నమోదు చేస్తారన్నారు. అనుమతులు లేకుండా బహిరంగ సమావేశం నిర్వహించే వారిపై కూడా కేసు నమోదు చేస్తారని చెప్పారు.

# అభివృద్ధిని ఆదరించండి - కె.కె రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి చేపట్టిన అభివృద్ధిని ఆదరించాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 50వ వార్డు పరిధి మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కును 50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి బుదవారం ఉదయం సందర్శించారు.ఈమేరకు పార్కుకి వచ్చిన వాకర్స్ తో కొంతసేపు ముచ్చటించారు.రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.వాకర్స్ తామంతా మీకు మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర సీనియర్ నాయకులు భరణికాన రామారావు ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం ,పప్పల సునీత,కృష్ణారావు మాస్టర్,బగాతి విజయ్,అమర్ రెడ్డి,రాజాన గంగరాజు,యం.సునీల్,అంబటి శైలేష్,సమ్మెట్ల వెంకటేష్, మువ్వల సంతోష్,నంబాల రాజేష్,బోట్టా రాజు,ప్రసన్నరెడ్డి,అప్పారావు మాస్టర్, రాజు,రఘు,రమేష్,శివరామ్, మురళీధర్,సోని, సరస,చిరంజీవి, త్రినాద్, రాంబాబు,సత్యనారాయణ, నారాయణరావు, రత్నం,దమయంతి,ధర్మవతి,పావని,రాజేశ్వరరావు, మోహన్,శివాజీ,కిరణ్,పార్కులు అసోసియేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం, మార్చి 20, మేజర్ న్యూస్: విశాఖ ఉత్తర నియోజ కవర్గం 53వార్డు శ్రీరామ్ నగర్లో శ్రీశ్రీశ్రీ చేపచెట్టు నూకాంబిక అమ్మవారు నాలుగోవ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు 53వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి తో కలిసి పాల్గొని వారి చేతులు మీదుగా ప్రజలకు అన్నసమారాదన చేశారు.ముందుగా ఆలయంలోకి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో అమర్ రెడ్డి,షేక్ బాబ్జి,నబి,హనుమంతు,అన్వర్,వల్లి,భాస్కర్,సంపత్,భాను,జయ,రామలక్ష్మి,సుజాత,శ్రీదేవి,చిన్ని,గిరీష్,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విజయనగరం

# బేబీ నాయనా ఇంటింటి ప్రచారం అదిరింది

## నేడు ఇంటింటికి ప్రచార కార్యక్రమం ప్రారంభించిన బేబినాయనా

**బొబ్బిలి, మార్చి 20, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల శంఖారావం పూరిస్తూ బుధవారం పట్టణంలో గల 8వ వార్డులో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో బేబీ నాయనా పాల్గొన్నారు. బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన ,మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ తెంటు. లక్ష్మునాయుడు,జనసేన పార్టీ ప్రచార కార్యనిర్వహణ కార్యదర్శి బాబు. పాలూరు, జనసేన పార్టీ నాయకులు పెద్దింటి. మనోజ్, బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు, మున్సిపాలిటీలో గల ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్సు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇన్చార్జిలు,పట్టణ మరియు మండల స్థాయిలో గల తెలుగుదేశం-జనసేన పార్టీల ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు యావన్మంది కూడా పాల్గొనడం జరిగింది.



# ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం



**బొబ్బిలి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలంలోని సీతయ్య పేట, రాజుపేట అంగన్వాడీ సెంటర్స్ విజిట్. రాజుపేట అంగన్వాడీ సెంటర్ లో బుధవారం పోషణ పక్వాడ ప్రోగ్రామ్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయలక్ష్మి హాజరయ్యారు. సెక్టార్ సూపర్ వైజర్ ప్రభావతి. అంగన్వాడీ టీచర్ విజయ. తల్లులు హాజరయ్యారు.

# సెప్టిక్ క్లీన్ వాహనంను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

**బొబ్బిలి, మార్చి 20, మేజర్‌న్యూస్:** పశువుల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆయా యజమాను పై ఉందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి స్థాయి పరిశీలనలో భాగంగా పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మేదర బంద, యాత వీధి, బొప్పడాపు వీధి, బంగారమ్మ కాలనీ మరియు గొల్లవీది ఏరియాలలో పర్యటించారు. అనంతరం మేదరబంద వద్ద మేజర్ డ్రైన్ లో పేరుకుపోయిన శిల్టును పురపాలక సంఘ వాహనంతో తొలగించుటను పరిశీలించారు. బొప్పడాపు వీధిలో నిరుపయోగంగా ఉండి మట్టి పేరుకుని పోయి ఉన్న నూతిని పరిశీలించి ఎటువంటి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా మూసివేయించాలని తెలియజేశారు. బంగారమ్మ కాలనీలో పశువులను పబ్లిక్ స్థలంలో కడుతున్న వారిని గుర్తించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కలుగుకుండా ఉండే వేరొక స్థలంలో కట్టుకోవాలని ఆదేశించారు. గొల్ల వీధి సందులలో ఉన్న చిన్న చిన్న కాలువలను శుభ్రపరచాలని ఆదేశించారు. తదుపరి క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల బొబ్బిలి పురపాలక సంఘానికి మంజూరు కాబడిన సెప్టిక్ క్లీన్ వాహనాన్ని ప్రారంభించారు.



# ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్



**బొబ్బిలి, మార్చి 20, మేజర్‌న్యూస్:** ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని బొబ్బిలి సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో మా ర్చి 20న బొబ్బిలి మున్సిపాలిటీలో గల మిలటరీ కాలనీ, రాజ్ మహల్ కాలనీలో, బొబ్బిలి పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ.ఎం. నాగేశ్వరరావు మరియు ఎస్ఐ జి లావరాజు గారి ఆధ్వర్యంలో, కేంద్ర పోలీసు బలగాలు (ఆరపీఈఎఫ్), సివిల్ పోలీసులు సయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాకారం

## మాజీ మంత్రి కోండ్రు

**వంగర, మార్చి 20, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోంఢ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు వంగర మండలం శివ్వాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉదయాన మురళీ కృష్ణారావు తోపాటు,మరో కొన్ని వైసీపీ కుటుంబాలు వారు తెలుగు దేశం పార్టీలో చేరగా,వీరికి పసుపు ఖండువాలు వేసి పార్టీలోకి అవ్వానించారు.అంతే కాకుండా మండలంలోఓని అగ్రహారం గ్రామానికి చెందిన కాంబోతుల లక్ష్మణ రావు,ఆయన అనుచరులు మరో కొంతమంది వైసీపీ కుటుంబాలు వారు స్టేజ్ మీదనే తెదేపాలో చేరారు,వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు వేసారు,అనంతరం కోంఢ్రు మురళి మాట్లాడుతూ, వైసీపీ నేతలు రాష్ట్రంలో ఉన్న వనరులను అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శలుగుప్పించారు. చంద్రబాబు 72 శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే, నేడు వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళు గడిచినా కనీసం 10 శాతం కూడా పూర్తి చెయ్యకలేక పోయారనీ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో యువతరానికి సరయిన అవకాశాలు లేక ఉపాధి నైపుణ్యం లేక రాష్ట్రంలో కోటిన్నర మంది యువతీ యువకులు నిరుద్యోగ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. యువతరానికి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలంటే అది ఒక్క తెదేపా తోనే సాధ్యం అని అన్నారు.అన్ని సామాజిక వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేసిందిని వైసీపీ పై మండిపడ్డారు.ఆర్థిక అసమానతలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే ప్రధాన కారణంగా విమర్శించారు.రాష్ట్రప్రభుత్వం ఆదాయం సమకూర్చుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.అంతేకాకుండా ప్రజల ఆదాయ వనరులు పెంచడం చేతకాని జగన్ రెడ్డి కేవలం ఓట్లు దండుకునే విషయంలోను మాత్రమే రాజకీయం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారన్నారు.రాష్ట్రంలో యువతీ యువకులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిస్థితికి ఈ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో 17 లక్షల కోట్ల రూపాయలు తెచ్చి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో



ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకొని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతుందన్న నమ్మకం ప్రపంచమంతా భరోసా కల్పించిధన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతున్నప్పటికీ, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇది అని చెప్పుకోలేని దుస్థితిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని మండి పడ్డారు.బటన్ నొక్కడు పేరుతో హడావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో పేదల గొంతునొక్కా రన్నారు. ఇలాంటి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి రానున్న ఎన్నికల్లో తరిమివేయాలని కోరారు. జగన్ రెడ్డిని ఇంటికి పంపిస్తే రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందన్నారు. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలు, నిరంకుశ చర్యలతో రాష్ట్రం తిరోగమనం బాటపట్టిందని మందిపడ్డారు. పెట్టుబడులు ఆకర్షించడంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు కి నెట్టవేయబడిందన్నారు. పారిశ్రామిక రంగంపూర్తిగా కుదేలైందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ ఎన్నికల శంఖారావం లో తెలుగుదేశం పార్టీ కి అఖండమైన మెజారిటీని ఇచ్చి గెలిపించాలని కోంఢ్రుకోరారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రగతిసాధ్యమన్నారు. శివ్వాం గ్రామానికి చెందినవైసీపీ పార్టీకి చెందిన అంబళ్ళ శ్రీనివాసరావు, కర్రి తాతబాబు,ఉదయాన గోవిందరావు, శాసపుచిన్న,ఉదయాన సింహాచలం, డి.జ నాయకులు కోటగిరి నారాయణ రావు,వి. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తలారి అచ్చిమాంబ తీర్థంలో అలరించిన గుర్రపు పందాలు



**లక్కవరపుకోట, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట తలారి గ్రామం లో వెలసిన శ్రీ అచ్చిమాంబ పేరంటాలు తీర్థం రెండవ రోజు వైభవముగా జరిగింది వర్షం కారణంగా కొంత జనసాంద్రత తగ్గినా వివిధ కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేసారు బుధవారం నిర్వహించిన గుర్రపు పందాలు అహుతుల్ని అలరించాయి జిల్లా స్థాయి పోటీలు కావడం తో వీటిని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గుర్రాలు ఒకదాని వెంట ఒకటి పరుగులు పెట్టి తమ సత్తా చూపించాయి ఈ పందాలలో గెలుపొందిన వారికీ గ్రామ పెద్దలు మారోతి రామారావు గుమ్మడి ప్రసాద్ తదితరులు అందజేసారు.

# పిడుగు పడి 35 గొర్రెలు మృతి

## ఆందోళనలో గొర్రెల కాపరులు



తెర్లాం, మార్చి 20, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వి. చిన్నయ్య పేట గ్రామంలో పిడుగు పడి 35 గొర్రెలు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. బుదవారం కురిసిన అకాల వర్షాల కారణంగా పొలంలో మంద కాయగా వర్షంతో పాటు పిడుగు పడి ఆ గ్రామానికి చెందిన వెన్నెల రాము లు కృష్ణ అప్పయ్య హెూంజరావు రాములు వారి గొర్రెలు మొత్తం 35 గొర్రెలు మృతి చెందాయని బాధితులు వాపోతున్నారు. జరిగిన సంఘటన పైన బాధితులు లాబో దిబో మంటూ సంభందిత అధికారులు కు విషయం తెలియ జేశారు. దాంతో పశుసంవర్ధక శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు వీఆర్వోలు వచ్చి మృతికి గల కారణాలను తెలుసుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పశువుల వైద్యాధికారి డాక్టర్ జే. నరేంద్ర ఆర్. ఐ. వీఆర్వో వెటర్నరీ అసిస్టెంట్ రామి నాయుడు భాదితులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

## ఎస్ ఐ ఆర్ జయంతి

బాడంగి, మార్చి 20, మేజర్‌న్యూస్: మండలంలో గల కోటిపల్లి, ముగడ గ్రామాల్లో బాడంగి ఎస్ ఐ ఆర్ జయంతి ఆధ్వర్యంలో ఆర్ పి ఎస్ ఎఫ్ కేంద్ర బలగాలతో బుధవారం ఫ్లాగ్ మార్చును నిర్వహించారు ఈ సందర్భం గా ఆమె రెండు గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు త్రోవ లేదని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు అయిన నిర్వహిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యం గా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు ప్రజలంతా ప్రశాంతంగా ఎన్ని కలను జరగడానికి పోలీసులకు అధికారులకు సహకారము అందించా లని ఆమె కోరారు ప్రజల భద్రతకు కావలసిన కేంద్ర రాష్ట్ర పోలీస్ బలగాలు తగి నన్ని అందుబాటులో ఉన్నాయని మీ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకోవచ్చని ఆమె తెలిపారు గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోవడం జరుగుతుందని ఆ



మె అన్నారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు 31 మంది ఆర్ పి ఎస్.ఎఫ్ పోలీసులు, బాడంగి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



బాడంగి, మార్చి 20, మేజర్‌న్యూస్: అధిక పోషకాలు గల పౌష్టికాహా రం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యము పొందవచ్చునని బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కే రాజ్యలక్ష్మి అన్నారు బుధవారం ఆమె ఆధ్వ ర్యంలో పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా అల్లువాని వలస, గూడెపు వలస గ్రామాల్లో పోషణ పక్వాడాపై అవగాహన కార్యక్రమాన్ని ఆమె నిర్వ హించారు రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసు గల పిల్లల తల్లిదం డ్రులకు వెయ్యి రోజులు సంరక్షణపై క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు పోషక ఆహారం లోపం లేకుండా నిరక్షరాస్యత లేని స్వయం శక్తి గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అంగన్వాడి కేంద్రాలను వాటి ద్వారా పోషక విలువలు కలిగినటువంటి ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు బాలింతలకు ఉచితంగా పంపిణీ చేస్తుందని దీనిని వారంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగనవాడి వర్కర్స్ సిబ్బంది సూపర్వైజర్లు వై వి నాగమణి చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వైకాపాను వీడిన చల్లవాని తోట సర్పంచు, పిఎసిఎస్ అధ్యక్షులు

### - జనసేన నెల్లిమర్ల నియోజకవర్గం అభ్యర్థిని లోకం మాధవి సమక్షంలో చేరిక
### - నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పన తమ లక్ష్యమని లోకం మాధవి వెల్లడి

పూసపాటిరేగ, మార్చి 20, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లవాని తోట పంచాయతీకి చెందిన సర్పంచు పతివాడ వరలక్ష్మి, కుమిలి కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పతివాడ శ్రీనివాసరావు వారి అనుచర గణమంతా వైకాపాను వీడి జనసేన పార్టీలో నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన అభ్యర్థిని లోకం మాధవి సమక్షంలో బుధవారం చేరారు. వీరందరికీ లోకం మాధవి కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లోకం మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగం తాండవించి ఉపాధులు లేకపోవడంతో యువతరమంతా వలస బాట పడుతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నియోజకవర్గంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా తన వంతు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. వలసల బాధ పట్టడం కాదు, మన నియోజకవర్గమే ఇతర ప్రాంతాల నుంచి ఉపాధి మార్గం చూపెట్టే విధంగా నియోజకవర్గాన్ని తయారు చేసే విధంగా చేసి చూపెట్టే సత్తా జనసేన తెదేపా భాజపా ఉమ్మడి అభ్యర్థినిగా తనపై ఉందని లోకం మాధవి అన్నారు. జగన్ ఇచ్చే సంక్షేమ పథకాలకు మోసపోవద్దని, ఈ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రాలైనా ఇవ్వలేదా అని జగన్ ప్రభుత్వం ఆలోచించుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వంలో సాగునీరు తాగునీరు లేక రైతులు ప్రజలు పాలు ఇబ్బందులు పడ్డారని, జనసేన తెదేపా భాజపా ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రామతీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తిచేసి తాగు తాగునీటి సమస్యలను నివారించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలలో కూడా



పక్షపాతం జరిగిందని, వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారికే ప్రభుత్వ పథకాల తప్ప ఏ ఒక్క పేదవారికి ప్రభుత్వ పథకాలు అందలేదంటూ విమర్శించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు ఎన్నికలు రావడంతో గడపగడపకు తిరుగుతున్నారని, అంతకుముందు ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని పట్టించుకోవడం వలన గ్రామాల్లో కాలువలు, రహదారులు వంటివి అధ్వానంగా తయారయ్యాయని విమర్శించారు. అంతకుముందు జనసేన పార్టీలో చేరిన పిఎసిఎస్ అధ్యక్షులు పతివాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్పంచ్ గా ఈ నాలుగున్నర ఏళ్ల సమయంలో పంచాయతీ పరంగా మౌలిక సదుపాయాల కల్పనలో న్యాయం చేయలేక పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో నాయకులనుంచి కనీస గౌరవం లేకపోవడంతోనే ఆ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరాల్సి వచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లోకం ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు జలపారి శివ, రాష్ట్ర మత్స్యకార కార్యవర్గ సభ్యులు కారి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతర ఆదాయం రూ .22.30 లక్షలు



చీపురుపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆదాయం రూ. 22,30,349 వచ్చినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. అమ్మవారి 26వ వార్షిక జాతర మహెూత్సవం సందర్భంగా టికెట్ ల ద్వారా రూ. 9,45,248, సూపరింటెండెంట్ ఎస్. విజయ్ కుమార్, సహాయ కమిషనర్, సి ఎఫ్ వో టి.అన్నపూర్ణ, తనిఖీదారు పి.వి.లక్ష్మి, సమక్షంలో తెరచి లెక్కించగా ఈ నెల 11నుండి 20 వరకు రూ. 12,85,101 లు వచ్చినట్టు తెలిపారు. కాగా బంగారం 4.6 గ్రాములు, వెండి 85.6 గ్రాములు భక్తులు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాద సంఘ ఎన్నికల్లో నాలుగు పదవులు ఏకగ్రీవం

## ఒక్క అధ్యక్ష పదవికే నెలకొన్న పోటీ శృంగవరపుకోట

శృంగవరపుకోట, మార్చి 20, మేజర్‌న్యూస్: న్యాయవాద సంఘ ఎన్నికల్లో కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులు ఏకగ్రీవమయినట్టు ఎన్నికల అధికారి మామిడి చంద్రశేఖర్, సహాయ ఎన్నికల అధికారి బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 5.15గంటలకు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మందా కామేశ్వర రావు, జి.సూరిదేముడు వేసిన నామినేషన్లను సోమవారం సాయంత్రం 5 గంటల సమయం ముగిసే సమయానికి ఉపసంహరించుకోక పోవడంతో అధ్యక్ష పదవికి పోటీ అనివార్యమయిందని తెలియజేసారు. కాగా న్యాయవాద సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యదర్శి బి.సత్యన్నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.అప్పారావు, సంయుక్త కార్యదర్శి ఎల్.అప్పారావు, కోశాధికారి బి.త్రిమూర్తులను సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు. న్యాయవాద సంఘ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా పని



చేయాలని మాజీ అధ్యక్షులు అల్లు సత్యాజీ, మాజీ కార్యదర్శి డబ్ల్యు.ఎన్. శర్మ తదితరులు సూచించారు.

# పింఛన్ పట్టాదారు పాసుపుస్తకాలపై సీఎం ఫోటోలు ఉండవచ్చా?

## టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు

**బాడంగి, మార్చ్ 20, మేజర్‌న్యూస్:** ఎలక్షన్ కమీషనర్ వారు ఆదేశాలు మేరకు అధికారులు రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఫోటోలు ఉన్నటువంటి వాల్ పోస్టర్స్ ను ఫొటోస్ ను బ్యానర్స్ ను రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం చేస్తున్నారు దీనికి గల కారణం ఓటర్లు రాజకీయ పార్టీలకు ప్రభావితం అవుతారని వాటిని ఈసీ ఆదేశాలు మేరకు తొలగిస్తున్నారు. అదేవిదంగా పెన్షన్ పుస్తకాలు మీద, భూముల పట్టాదారు పాస్ బుక్స్ మీద భూమి సర్వే రాళ్లు మీద, ఇల్లు పట్టాల మీద, ముఖ్యమంత్రి ఫోటో ఉండవచ్చా? అని రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ప్రశ్నించారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీని వలన ఆయా పార్టీ కి ఓటర్లు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్నందున దీనిని ఈసీ దృష్టికి తీసుకోనివెల్లి వాటాన్నింటిని అధికారులు తీసుకొని ఆఫీస్ ల్లో భద్రపరి చి మరల జనరల్ ఎలక్షన్ అయిన తరువాత వాటి ని ఆయాలబ్దిదా రులకు అంద జేయవలసినదిగా మీడియా ద్వారా ఎలక్షన్ కమీషనర్ వారిని కోరుచున్నాను అని ఆయన అన్నారు.



# అందరికీ మంచి జరిగింది అని నమ్మితే ఓటు వెయ్యండి

## మంత్రి బొత్స సత్యనారాయణ



**చీపురుపల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అందరికీ మంచి జరిగింది అని నమ్మితే మళ్ళీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని రామలింగాపురం గ్రామంలో బుధవారం వైసీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందన్నారు. ఎన్నికల ముందు ఎన్నో కూటములు వచ్చి హామీలు ఇస్తారని వాటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. వైసీపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే మరింత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్ని ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు అందించేలా జగన్మోహన్ రెడ్డి పాలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సచివాలయం, గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో అన్ని ప్రభుత్వ శాఖల సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రిదే నన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, బొత్స సందీప్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు మీసాల వరహాల నాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు పరిశోధనలు కీలకం

## - ఐసిజిఇబి డైరెక్టర్ డాక్టర్ రమేష్

**నెల్లిమర్ల, మార్చ్ 20, మేజర్‌న్యూస్:** మానవ మనుగడకు పరిశోధనలు అత్యంత కీలకమని ఐసిజిఇబి (ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ అండ్ బయోటెక్నాలజీ) డైరెక్టర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ వి.శొంటి మాట్లాడుతూ ఆహార ధాన్యాల దిగుబడులు అధికంగా ఉండాలంటే పంటకు చీడ, పీడల బెడద ఉండరాదన్నారు. వీటిపై విస్తృత పరిశోధనలు జరిపి దిగుబడులు పెరిగేలా చూడాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సెంచూరియన్ విశ్వ విద్యాలయంలోని స్మార్ట్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కలసి సంయుక్తంగా నిర్వహించిన , మిపామ్-2024 (ఇంటరాక్టివ్ మీట్ ఆన్ మోలిక్యులర్ ఇంట్రికసీస్ ఆఫ్ ప్లాంట్) సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వృక్ష శాస్త్రవేత్తలు, పరిశోధకులు కలసి పరస్పర శాస్త్రీయ చర్చలు జరపడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి ముఖ్యమైన ప్రాంతీయ సమస్యలను చేపట్టేందుకు యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి.వి.కట్టిమణి వీడియో సమావేశంలో మాట్లాడుతూ ఈ రంగంలో పనిచేస్తొన్న శాస్త్రవేత్తలు



విభిన్న సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ పరస్పర సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, డాక్టర్ అనిరుద్ధ్ కుమార్, డాక్టర్ సురేంద్ర కుమార్ రాయ్ తదితరులు ప్రసంగించారు. సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మోలిక్యులర్ బయోలజీ, తేజ్ పూర్ విశ్వవిద్యాలయం, ఐసిజిఇబి, డిల్లీ విశ్వవిద్యాలయం, ఐఐటి గౌహతి , ఆర్సిబీ ఫరీదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పలువురు పరిశోధకులు, గిరిజన విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ శరత్ చంద్ర, ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, ప్రొఫెసర్ పి.శ్రీదేవి, డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహోత్సవానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



**పోలాకి, మార్చ్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో పల్లి పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర లక్ష్మీదేవి శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ మరియు బి సి సెల్ ఇన్చార్జి ధర్మాన కృష్ణ చైతన్య స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు చామర్తి బాల భాస్కరన్ స్థపతి ఆలయ సదా శిల్ప రత్న ఆలయ నిర్మాణ ధర్మకర్త కరణం రామారావు దంపతులు మధ్య స్వామి వారికి కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు మండల నాయకులు కనితి కృష్ణారావు పోలాకి ఎంపిటిసి తూలుగు అశోక్ స్థానిక సర్పంచి భూస రమణ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యస్ పి జిఆర్ రాధిక ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**కొత్తూరు, మార్చి 20, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రం లో బుధవారం సాయంత్రం జిల్లా పోలీస్ సూపరెండెంట్ జి ఆర్ రాధిక ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలదృష్ట్యా ఎటువంటి హింసాత్మకం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిపించేందుకు కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ నుండి నివగాం రోడ్‌లో గల వెంకటేశ్వర దేవాలయం వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో జిల్లా యస్ పి జి ఆర్ రాధిక తో సహా టెక్కలి డియస్పిబాల చంద్రారెడ్డి, కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వేణుగోపాల్, హిరమండలం, కొత్తూరు యస్ ఐ లు నారాయణస్వామి, యం ఏ అహమ్మద్ లు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. గ్రామాల్లో స్వేచ్ఛా పూరితమైన వాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించు కోడానికి పోలీసుల మద్దత్తు ఉంటుందని, ఎన్నికల నిభందలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఎన్నికలో ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సాయంత్రం రెండవ కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో కొత్తూరు వీధుల్లో పోలీస్ కేంద్ర బలగాలతో పోలీస్ కావాతు నిర్వహించారు.



# తలగాంలో ఉచితంగా మొక్కలు పంపిణీ



**వంగర, మార్చి 20, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని తలగాం గ్రామంలో ఖండాపు కన్నన్నాయుడు 40 వేలు రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా మూడు రకాల నిమ్మ, జామి,సపోటా మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. బుధవారం నాడు ఆ గ్రామంలో ఖండాపు మహిదర్ నాయుడు మరణిం చిన సందర్భంగా ఆయన తండ్రి కన్నమ నాయుడు 600 మొక్కలను 600 కుటుంబాల వారికి వీటిని అందజేశారు. గ్రామస్తులు అభినందించారు.

# రామభద్రపురంలో క్షయ వ్యాధిపై ర్యాలీ

**రామభద్రపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం క్షయ వ్యాధి పై ర్యాలీ నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు రెండు వారాలు మించి దగ్గు గాని జ్వరం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కపపరీక్షలు చేసుకోవాలని ఆయన అన్నారు ఆరు నెలలు సక్రమంగా మందులు వాడితే ఈ వ్యాధి నివారించవచ్చని ఆయన అన్నారు పెద్దవళ్ల లో బీసీ జి వ్యాక్షన్ వేసుకోవడం ద్వారా ఈ క్షయ వ్యాధి భారి నుండి పడకుండా ఉండవచ్చునా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టీబి హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి హెల్త్ సూపర్వైజర్ నడిమెంటు వాసుదేవరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు



## నేడు మండల సర్వసభ్య సమావేశం

**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల సర్వస భ్య సమావేశం ఈనెల 21వ తేదీ గురువారం నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎంపీ డీవో సిహెచ్.వెంకటేష్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడుతూ ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించే సమావేశానికి సంబం ధించిన సమాచారాన్ని స్థానిక ఎమ్మెల్యే, జెడ్పిటిసి, ఎంపిటీసీలు, పంచాయతీ సర్పంచులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు చేరవేసినట్టు ఆయన చెప్పారు. మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు అవసరమైన అన్ని రకాల సమాచారంతో కూడిన వివరాలతో సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు. గిరిజన ప్రజా ప్రతినిధులు పాలకవర్గ సమావేశంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీడీవో సిహెచ్. వెంకటేష్ కోరారు.

## వీఆర్వో కుటుంబానికి ఆర్థిక సాయం



**మాకవరపాలెం, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఇటీవలే చనిపోయిన లాలం సూరిబాబు వీఆర్వో కుటుంబానికి శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు, టీడీపీ నాయకులు కలిసి లక్ష రూపాయలను సమకూర్చారు. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఈ నగదును సూరిబాబు తల్లిదండ్రులు లాలం తాతాలు, లాలం దేవుడమ్మలకు అందజేశారు.

## ఉప ముఖ్యమంత్రిని ఓటమే లక్ష్యంగా పని చేయాలి

### మాడుగుల టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు పిలుపు




**మాడుగుల, మార్చి 20, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును ఓటమే లక్ష్యంగా పని చేయాలనిమాడుగుల టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు జనసైనికులకు పిలుపునిచ్చారు. మాడుగుల ఘాట్ రోడ్డు జంక్షన్ లో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావును జనసేన సైనికులకు పరిచయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను సమన్వయం చేస్తు ప్రచారంలో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే టిడిపి నాయకులు పివిజి కుమార్, గవిరెడ్డి రామానాయుడులను కలవడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచక, అక్రమ దౌర్జన్యాలను ప్రతి ఒక్క జన సైనికులు ప్రజల్లోకి బలం గా తీసుకుని వెళ్లాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో వైసిపి దౌర్జన్య పాలన నచ్చక ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మండలాల వారీగా చాలామంది పార్టీలో చేరుతు న్నారన్నారు. గ్రామాల్లో ఇరు పార్టీల మధ్య ఎటువంటి విభేదాలు ఉన్న రాయపురెడ్డి కృష్ణ దృష్టికి, లేదా మా దృష్టికి గాని తీసుకొస్తే పరిష్కారం చేస్తామని ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరు కలిసి గెలుపుకు కలిసి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాయపురెడ్డి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గట్రెడ్డి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శిలు దాసరి అచ్యుతరావు, తాటికొండ రామకృష్ణ, వీర సురేఖ ఉపాధ్యక్షులు కోన శ్రీనివాస్, దయ యాదవ్, జనపురెడ్డి ఈశ్వరరావు, పిన్నపూల కొండలరావు వివిధ గ్రామాల జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో.సురేంద్ర, వి. ఉమామహేశ్వర రావు అన్నారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో సిపిఎం నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యద ర్శి వర్గ సభ్యులు కిల్లో. సురేంద్ర, వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. సిపిఎం అధిష్టానం ఎన్నికల బరిలో దిగే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించనుండడంతో వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శ్రమిం చాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని, పొత్తుల పార్టీలు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని వారన్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న సిపిఎం అభ్యర్థులు విజయం సాధించడం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలని




కిల .సురేంద్ర,వి. ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా, మండల స్థాయి నాయకులు పొద్దు.బాలదేవ్, కిండంగి.రామారావు, గెమ్మెలి. చినబాబు, పాంగి. రామన్న, మగ్గన్న, మొద్దు, జోషి, అప్పన్న, కోగేష్, అప్పలస్వామి, సిహెచ్. గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం

**సంతబొమ్మాళి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం బుధవారం అంగ రంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేదపండితుల చే స్వామి వారి కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహిస్తున్నారు. ముందు రోజు సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను సంతబొమ్మాళి పుర వీధులలో తిరు వీధి నిర్వహించి బుధవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యావచన, అంకురార్పణ, మండప ఆరాధన, సహస్ర నామ పూజ కార్యక్రమం చేశారు .సంతబొమ్మాళి పండితులు బంకుపల్లి వెంకన్న బాబు ఆధ్వర్యంలో వేదపండితులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, మావూదూరు విజయబాబు స్వామి వారి కల్యాణం వైభవంగా జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు దంపతులు సౌజన్యం తో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులుఈ



కళ్యాణం ను తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వకరించారు. ఈ సందర్భంగా రాత్రి వేళ భజన కాలక్షేపం జరిగింది.

# అయ్యన్న సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ వలసలు

**మాకవరపాలెం, మార్చి 20, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం రామన్నపాలెం పంచాయతీ శివారు వెంకయ్యపాలెం గ్రామంలో తెలుగుదేశం శంఖారావం కార్యక్రమంలో భాగంగా రామన్నపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నక్కిన ప్రకాష్, చల్ల గణేష్, యాక వామునాయుడు, ఏక అప్పలనాయుడు వైసిపి నాయకులు 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే చినరాచపల్లి గ్రామం నుండి చింతల రాజేశ్వరి, వార్డు మెంబర్ చింతల హరిచంద్ర అప్పలనాయుడు, మాజీ వార్డు మెంబర్ చింతల రాంబాబు 20 కుటుంబాలు వైసిపి నుండి, అలాగే వెంకయ్యపాలెం గ్రామం నుండి అడిగర్ల శ్రీనివాస్, మండల వైసిపి బిసి సెల్ అధ్యక్షులు అడిగర్ల నాగమణి, వార్డు మెంబర్ కొండ్రపు సత్తిబాబు, మాజీ వార్డ్ మెంబర్ 35 కుటుంబాలు వైసీపీ నాయకులు మొత్తం రామన్నపాలెం పంచాయతీలో సుమారు 65 కుటుంబాలు వైసిపి నాయకులు 150 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి మాజీ మంత్రి, నర్సీపట్నం



నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మహిళను మోసం చేసిన

## కేసులు జైలు శిక్ష జరీ మన

**రామభద్రపురం, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలంలో రొంపిల్లి గ్రామానికి చెందిన మొదలు కృష్ణ ఒక మహిళను మోసం చేసిన పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి గర్భవతిని చేసి నా కేసులో బుధవారం మొదలు కృష్ణకు 11 సంవత్సరాలు జైలు శిక్ష 5000 జరిమవి ధిస్తూ విజయనగరం మహిళా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి పద్మావతి తీర్పుని ఇచ్చినట్లు రాంభద్రపురం ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి అదే గ్రామానికి చెందిన కింతల సోముల మ్మ కుమార్తె ను పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెని లోబోర్చుకుని మానభంగం చేయడంతో ఆమె గర్భవతి దాల్చిందని తెలిపారు నిందితుడు పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో అప్పట్లో పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేశారని తెలిపారు బాధితులు తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారని ఇరు పక్షవాదను లు పూర్తయిన పిదప న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

### పోలింగ్ స్టేషన్‌ను

## సందర్శించిన పోలీస్ అధికారులు



**సారవకోట, మార్చి 20, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం ధర్మ లక్ష్మీపురం పోలింగ్ స్టేషన్ ను నిన్న నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు స్థానిక సారవకోట మండల సబ్ ఇన్స్పెక్టర్ జి అప్పారావు ధర్మలక్ష్మీపురం పోలింగ్ స్టేషన్ను సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని ఎన్నికలు శాంతి భద్రతలుగా జరిపించాలని కోరారు. ఈ ఎన్నికలలో ఎటువంటి అరాచకాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని అటు పోలీస్ సిబ్బందిని అలాగే పోలింగ్ అధికారులను సహకరించాలని కోరారుఅలా లేని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

# మెజార్టీ రికార్డ్ సృష్టించాలి

**- జగన్ నేతృత్వంలో విశాఖ గ్లోబల్ హబ్ కాబోతుంది...**
**- దక్షణ నేతల సమన్వయ కమిటీ లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్-రాష్ట్రంలో వైసీపీ మెజార్టీలో**

**విశాఖపట్నం, మార్చి 20 మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం రికార్డు సృష్టిస్తుందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 37, 38, 39, 41, 42 వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, బూత్ ప్రెసిడెంట్ లతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయా దక్షిణ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గెలుపు ఖాయమని, 60 నుండి 70% మెజార్టీని తీసుకువచ్చేలా పని చేస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. శాలువాలు పుష్పగుచ్చాలు అందజేసి పూలమాలలతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ సత్కరిస్తూ శుభాకాంక్షలు





తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వార్డులో ప్రతి గడపను, కుల సంఘాల నేతలను, ముఖ్యంగా యువతను కలిసి జగనన్న అభివృద్ధిని, భవిష్యత్ కార్యాచరణను తెలియజేయాలన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ఇప్పటికే పేదలకు సగం మందికి పైగా ఇల్లు మంజూరు చేశామని, నూతన పెన్షన్లు, ప్రజల సమస్యల పరిష్కరించేందుకు ఎక్కడా జరగనీ ప్రజాదర్బార్లు, వారంలో 30 నుండి 40 మంది రోగులను కలిసి ఆర్థిక సాయం అందించడం వంటి అంశాలు ప్రతి గడపకు తెలియజేయాలన్నారు. విశాఖ గ్లోబల్ హబ్ గా మారబోతుందని, మళ్లీ జగన్మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ గెలుపుతో పాటు మన విశాఖ ఎంపీ బొత్సా ఝాన్సీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఎవరి ప్రలోబాలకి లొంగకుండా నిజాన్ని గెలిపించుకోవాడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు

## పిచ్చుకల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి




మద్రిపాలెం, మార్చి 17 మేజర్ న్యూస్: అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జే.డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మురళీనగర్ లోగల వైశాఖి స్పోర్ట్స్ పార్క్ (స్కేటింగ్ పార్క్), వాకర్స్ క్లబ్, సుదర్శన పార్క్, బిర్లా జంక్షన్, తదితర ప్రాంతాల్లో పిచ్చుకల దినోత్సవం సందర్భంగా పిచ్చుకల కోసం వరి కుచ్చులు, మట్టి ఆవాసాలు, నీటి పాత్రలు చెట్లుకు కట్టి, పార్కులోకి వచ్చిన వాకర్స్, చిన్నపిల్లలతో కట్టించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వి.వి లక్ష్మినారాయణ (జే.డి) మాట్లాడుతూ అంతరించిపోతున్న పిచ్చుకల సంరక్షణ బాధ్యత ప్రతీఒక్కరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైశాఖి స్పోర్ట్స్ పార్క్ ట్రెజరర్ మల్ల రామకృష్ణ, పిన్నమనేని శ్రీనివాస్, చంద్రశేఖర్, జెడి గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## భీమిలి డైట్‌లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



భీమునిపట్నం, మార్చి 20, మేజర్ న్యూస్ : పిచ్చుకలు ఆహారంగా తినే చిన్న కీటకాలు,క్రిములు వలన జీవవైవిధ్య సమతుల్యత సాధ్యమవుతుందని, పంట పొలాలకు ముప్పు తగ్గించి మన ఆహారభద్రతకు కాపు కాస్తుందని డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 వరకూ జాతులు గల పిచ్చుకలు పక్షుల్లో చిన్నవిగా ఉంటాయి. గంటకి 50 కి.మీ స్పీడ్ తో ఎగురుతాయని, దురదృష్టవశాత్తు ఎంతో మేలు చేసే పిచ్చుకల ఉనికిని మనమే ప్రమాదంలో పడేసాం అని అన్నారు.ఛాత్రోపాధ్యాయుని రితీషా మాట్లాడుతూ చిన్నప్పుడు ఊళ్ళల్లో పొద్దన్నే పిచ్చుకలు గుంపుగా కిచకిచలతో సందడి చేసేవని, పంట చేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ వాలేవని,నేడు జీవనశైలిలో వేగంగా వచ్చిన మార్పులు 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం'గా పరిణమించాయని, పట్టణీకరణ, అంతరిస్తున్న పచ్చదనం, రసాయనాల వినియోగం మితిమీరడంవలన పిచ్చుకల జాతికి అంతరించి పోతున్నాయన్నారు. రెండవ సెమిస్టర్ విధ్యార్థి రఘు మాట్లాడుతూ ఒకప్పుడు పల్లెటూర్లల్లో రైతులు పిచ్చుకల ఆహారం కొరకు వరి కంకులు ఏర్పాటు చేసేవారని, పట్టణీకరణ వలన ఆ అలవాటు తప్పిపోయిందని, కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో బాల్కనీలలో పక్షులకు నీటి వసతి ఏర్పాటు చేయాలని, వాటర్ బాటిల్ తో బర్డ్ ఫీడర్ను తయారుచేసి చెట్లకు వేలాడదీయాలని అన్నాడు. డైట్ ఛాత్రోపాధ్యాయులు పిచ్చుక బొమ్మలను పట్టుకొని వాటిని కాపాడాలన్న ప్లకార్డులతో ఐ లవ్ స్పారో అంటూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సారిపల్లి త్రినాధ రావు, ఎం. మహాలక్ష్మి, జే. మాధవి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని ఆదరించండి కేకే రాజు



మాధవధార, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి చేపట్టిన అభివృద్ధిని ఆదరించాలని, వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మురళి నగర్ వైశాకి పార్కును వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. వాకర్స్ తో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించాలని కోరారు.

## 'వాసుపల్లి' సమక్షంలో పలువురు వైసీపీలో చేరిక



విశాఖపట్నం, మార్చి 19, మేజర్‌న్యూస్:వైసీపీ మండల(36, 38, 39 వార్డుల) పార్టీ అధ్యక్షురాలు, 39వ వార్డు ఇన్‌చార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో బుధవారం ఉదయం పలువురు వైసీపీలో చేరారు. 39వ వార్డుకు చెందిన పోలవరపు చంద్రరావు, కారి అప్పారావు తదితరులకు ఎమ్మెల్యే వాసుపల్లి కండువాలు వేసి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొల్లి సింహాచలంతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నియంత పరిపాలన పోయి, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం రావాలి



అనకాపల్లి, మార్చి 20, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని అనకాపల్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ, జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు శ్రీరామదాసు గోవింద, బిజెపి నాయకులు బొడ్డేడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని ఆంధ్ర రాష్ట్రంలో ఈ జగన్మోహన్ రెడ్డి నియంత పరిపాలన పోయి, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం రావాలని నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక స్థాయిలో ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 81వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఉమ్మడి నాయకులు



అనకాపల్లి, మార్చి 20, మేజర్ న్యూస్: అనకాపల్లి జనసేన పార్టీ తరుపున తెలుగుదేశం, బీజేపీ పార్టీల కూటమితో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కొణతాల రామకృష్ణ తరుపున బుద్ధ రాజేష్ ఆధ్వర్యంలో 81వార్డ్ లో తెలుగుదేశం, బీజేపీ పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలతో ఉమ్మడి నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దింపి రామ రాజ్యాన్ని తెచ్చుకోవాలని, మధ్య తరగతి కుటుంబాల్లో అనేక ఒడిదుడుకులు సృష్టించిన ప్రస్తుత పాలకులకు సరైన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. మనమంతా గాజు గ్లాస్ గుర్తు పై ఓటువేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కన్వీనర్ మళ్ళ సురేంద్ర, కొణతాల బాలసుబ్రమణ్యం, బిజెపి అనకాపల్లి పట్టణ శాఖ నాయకులు కొణతాల అప్పలరాజు, విల్లూరి హరి, మహిళా నాయకురాలు బుద్ధ చంద్ర, మారిశెట్టి శంకర్రావు, ఎండకుర్తి అప్పలరాజు, దాడి బుజ్జి, మల్ల రామ్ బుజ్జి, పీలా నాని, పోలమరశెట్టి చంద్రశేఖర్, పీలా రాముడు, శ్యాంసుందర్, కాంద్రేగుల జగ్గారావు, మద్దాల నారాయణరావు, బొడ్డేడ సంతోష్, ఉమా, ప్రసాద్, పిన్నింటి కనకారావు, మనో శ్రీను, కర్రి మహాలక్ష్మి నాయుడు, నంద్యాల గణేష్, నాయుడు, జొన్నాడ సురేష్, రాజు, తెలుగుదేశం – జనసేన – బిజెపి పార్టీలకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనారాయణస్వామి వార్షికోత్సవాలు



**మాడుగుల, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.కోడూరులో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి 34వ వార్షికోత్సవ కల్యాణ మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలకు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు, జనసేన పార్టీ ఇంచార్జి రాయపురెడ్డి కృష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరువురు నేతలను నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రసాద్‌తో పాటు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జి గొల్లవిల్లి శ్రీరామమూర్తి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మింది వరాహమూర్తి, అప్పాన భాస్కరరావు,అప్పాన వెంకటరమణ, జెల్లి సూర్యప్రకాష్ రావు,భీమరశెట్టి పైడం నాయుడు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గన్నారు.

## శ్రీ కొత్తమ్మ తల్లికి వైసిపి అభ్యర్థుల ప్రత్యేక పూజలు

**అరకులోయ, మార్చి 20, మేజర్‌న్యూస్:** అరకులోయ ఘాట్ రోడ్డులోని కాశీపట్నం శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారికి ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని డాక్టర్ గుమ్మ. తనూజరాణి వినయ్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం.మత్స్యలింగం బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతగిరి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రీ కొత్తమ్మ తల్లిని దర్శించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి మెండుగా ఆశీస్సులు తీసుకున్నారు. అంతేకాకుండా క్రైస్తవులు ప్రత్యేకంగా నిర్వహించిన దైవ ప్రార్థన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ, అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి, చిలకలగెడ్డ ఎంపీటీసీ తడబారికి.మితుల, వైసిపిపార్టీ అనంతగిరి మండల శాఖ అధ్యక్షుడు రేగబోయిన.స్వామి, జెసిఎస్ కోఆర్డినేటర్ భీమవరపు.గంగులు పాల్గొని దైవజనుల ఆశీస్సులు అందుకున్నారు. ఈ గిరిజన నాయకులకు దైవ సేవకులు దీవించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి.ఆనంద్, షేక్ మదీనా, దూరు.గంగన్నదొర, జి. మధుసూదనరావు,కె. గంగరాజు, బి. నాగేశ్వరరావు, కె.సూర్యనారాయణ,



శెట్టి. లక్ష్మణరావు,పాగి.అప్పారావు, జె.సన్యాసిరావు, ఎస్. పెంటమ్మ, సింహాద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ పాతపట్నం



**పాతపట్నం, మార్చి 20, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి రెడ్డి శాంతి తనయులు వైఎస్ఆర్సీపీ యువ నాయకులు రెడ్డి శ్రావణ్, రెడ్డి ఓం శ్రీ క్రిష్ణ పాతపట్నం బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో నేడు గుడ్ మార్నింగ్ పాతపట్నం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, ఓం శ్రీ క్రిష్ణ స్థానిక ప్రజలను కలిసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ వైఎస్సార్సీపీ అభ్యర్థి శ్రీమతి రెడ్డి శాంతి కి మీ మద్దతు తెలపాలని కోరుతూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో మళ్ళీ గెలిపించాలని వారిని విజ్ఞప్తి చేసారు.

## ముగిసిన ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు

**- ఎంపీపీ రామారావు ,సర్పంచ్ నిర్మల, ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం**
**- ప్రతిష్ట మహోత్సవములు సందర్భంగా భారీ అన్నసమారాధన**
**- పెద్ద ఎత్తున అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**

**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో నిర్వహించి న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట "ఏకాహ్నిక" మహో త్సవములు బుధవారం ముగిశా యి. గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో, గ్రామ స్తుల సహకారముతో నిర్మాణం చేపట్టిన శ్రీఅభ యాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహో త్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీఅభ యాంజనేయ స్వామి ఆలయ ప్ర తిష్ట మహోత్స వములు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు జరిపారు. శ్రీఅభ యాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్స వములు సందర్భంగా విగ్నేశ్వ రపూజ, మండల మండపారాధన , ప్రతిష్ట కార్యక్ర మం, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహిం చారు. శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు గ్రామ పురోహితులు, బ్రహ్మశ్రీ వేద మూర్తులు అంపోలు శ్రీనివాస రావుశర్మ ఆధ్వర్యంలో , రుత్వికులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు రేజేటి నిరంజన్ కుమార్ , బ్రహ్మశ్రీ రేజేటి వెంకటరమేష్, బ్రహ్మశ్రీ మహమిడి సురేష్ కుమార్ శర్మ,



బ్రహ్మశ్రీ పొందూరు బాల వెంకటసాయిశర్మల సహకారముతో ప్రతిష్ట మహోత్సవ ములు ఘనంగా జరిగాయి. అదే విధంగా శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహో త్సవములు సందర్భ ముగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమమును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద మును స్వీకరించారు. ఈకార్య క్రమం లో గంట శంకర్రావు, దొగ్గ ధనుంజయరావు, గంట రామి నాయుడు, యేగిరెడ్డి పోలినాయు డు, యేగిరె డ్డి సూర్యనారాయణ, అక్కేన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహాలు ప్రాణ ప్రతిష్ట
## అనంతరం అన్న సమారాధన



**సాలూరు, మార్చి 20, మేజర్‌న్యూస్:** మండలములో కర్రివలస గ్రామములో కరిచర్ మాంబేశ్వర ఆలయం వద్ద బుధవారం ఉదయం నవగ్రహాలు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు గ్రామ పురోహితులు ప్రభాకర్ రావు శివాలయం అర్చకులు రవి మరియు వేద పండితులు హోమ కార్యక్రమాలు నిర్వహించారు మధ్యాహ్నం శివాలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు కర్రివలస పంచాయతీ మధుర గ్రామాలు బొబ్బిలి వలస గరం పేట అమ్మ వలస సీతమ్మ పేట గ్రామాలు నుండి భక్తులు వచ్చి తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త రౌతు తిరుపతిరావు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో రెండు రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామములో యువకులు భక్తులు అంతమంది శ్రమ రూపంలో వస్తు రూపంలో నగదు రూపంలో సహాయ సహకారములు అందజేసిన భక్తులు అంతమందికి శివుడు కరుణాకటాక్షాలు ఉంటాయని ధర్మకర్త తెలిపారు.

## సంతకాలతో ముగించిన సర్వసభ్య సమావేశం

**- ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ తో సమస్యలుపై జరగని చర్చ**
**- కోడ్ అమల్లో ఉన్నందున సంతకాలతో ముగిస్తున్నట్లు తెలిపిన ఎంపీడీ వో సూర్యనారాయణ**

**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నం దువల్ల స్థానిక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం సభ్యుల సంతకాలతో ముగించా రు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల ఉప ఎంపీపీ బత్తల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అయితే ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి సమస్యలపై సర్వసభ్య సమావే శంలో చర్చించలేమని మండల పరిష త్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ సభ్యులకు తెలియజేశారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం 90 రోజుల లోపు నిర్వహించాల్సి ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు ఈసమావేశమును నిర్వహించా మన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల కేవలం సభ్యుల సంతకాలు తీసుకుంటాము తప్ప ఎటువంటి సమస్యలపై చర్చించడం పనికిరాదని సభ్యులకు తెలియజేశారు. ఈసమావేశంలో ఉమ్మ డి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఉప ఎంపీపీ నేరడుబిల్లి లక్ష్మి, ఎంపీటీసీ



సభ్యులు ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు) , దేవాతి నారాయణమ్మ, గుంట్రేడ్డి అన్న పూర్ణమ్మ, చింతల రూపవతి, సర్పంచ్ లు బొంతాడ మహేశ్వర రావు (మహేష్) బోను చంద్రినా యుడు, కరణం రవీంద్ర, బేత వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి



**మెలియాపుట్టి, మార్చి 20, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సరిహద్దులో నిఘా పెంచిన నేపథ్యంలో ఒడిశా సరిహద్దులో ఏఎస్పీ ప్రేమ్ కాజల్ తనిఖీ నిర్వహించారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని గొప్పిలి గ్రామములో ఆంధ్రా-ఒడిశా సరిహద్దు చెక్ పోస్టు ను జిల్లా ఎడిషనల్ ఎస్పీ జీ .ప్రేమ్ కాజల్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు వాహనాలను తనిఖీలు చేపట్టారు. చెక్ పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమ మద్యం, నగదు, గుట్కా, ఇతర పదార్థాలు చెక్ పోస్టు దాటకుండా పోలీసులు తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.

## పేటలో 'మన మార్ట్' షాపింగ్ మాల్ ప్రారంభం

### - సురక్షితమైన కుటుంబం కోసం ఆర్గానిక్స్ ఫుడ్స్ : మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, మార్చి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన రావాడ మోహనరావు "మన మార్ట్" ఎం ఆర్ సి ఏజెన్సీస్ నూతన షాపింగ్ మాల్ ను మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య బుధవారం ప్రారంభించారు. సురక్షితమైన కుటుంబం కోసం ఆర్గానిక్ ఫుడ్స్ మన మార్ట్ షాపింగ్ మాల్ లో లభించనున్నాయి. రసాయనక ఎరువులు వాడని కూరగాయలు, ఆహార పదార్థాలను ప్రజలకు అందించే ఉద్దేశంతో తన సొంత పొలంలో సేంద్రియ ఎరువుల ఉపయోగించి పండించిన కూరగాయలు, ఆకుకూరలు, ఇతర ఆహార పదార్థాలు మన మార్ట్ సూపర్ మార్కెట్ ద్వారా విక్రయించినట్లు మన మార్ట్ అధినేత రావాడ మోహనరావు తెలియజేశారు. నరసన్నపేట పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకుం టారని ఆశిస్తూ ఈ మన మార్ట్ అందుబాటులోకి తీసుకొచ్చామని, వినియోగ దారులకు స్వచ్ఛమైన కూరగాయలను, ఆహార పదార్థాలను ఇంటి వద్దకే అందించే కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, ఎంపిపిలు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ, వైఎస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు, గుప్త,వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, నేతింటి సింహాచలం, ముద్దాడ అప్పలనాయుడు, సదాశివుని క్రిష్ణ, మాజీ ఎంపిటిసి మార్పు విజయ్ కుమార్, ముద్దాడ శిమ్మయ్య, ఎంపిటిసి నాగవంశం శ్రీనివా సరావు డేవిడ్, రాము, అంధరపు పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు విద్యుత్ వైర్లుపై పడిన చెట్లు

### - యుద్ధ పాతిపదికన తొలగించి
### - విద్యుత్ సరఫరా పునరుద్ధరించిన అధికారులు

**గరుగుబిల్లి, మార్చి 20, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం కారణం గా బుధవారం ఉదయం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వర్షంతో పాటు వీచిన భారీ గాలులకు పలు చోట్ల విద్యుత్ వైర్లుపై చెట్లు పడ్డా యి. దీంతో మండల విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆయా గ్రామాలలో విద్యుత్తు వైర్లుపై పడిన చెట్లును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మండల పరిధి లోని గొట్టివలస తదితర గ్రామాల్లో పలుచోట్ల విద్యుత్ వైర్లుపై చెట్లు పడడంతో వాటిని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధ రించడం జరిగిందని మండల విద్యుత్ శాఖ ఏఈ బొంతాడ శంకర్రావు తెలిపారు. అదేవిధంగా వైర్లుపై చెట్లు పడిన కొద్ది గంటల వ్యవధిలోనే తొలగించి యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని ఏ ఈ శంకర్రావు పేర్కొన్నారు.

## తక్కువ కాంతిలో ఫొటోగ్రఫీ ప్రమాణాలతో..రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ

### - రూ. 18,999 నుంచి ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 19, 2023: రియల్ మీ అనేది భారత దేశంలో అత్యంత నమ్మదగ్గ స్మార్ట్ఫోన్. ఇది రియల్ మీ నార్జో అనేది ఒక స్టైలిష్ స్మార్ట్ఫోన్. అది మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని ఇస్తుంది. భారత దేశంలో 16 మిలియన్ల వరకు పెరుగుతున్న వినియోగదారులను కలిగి ఉన్న రియల్ మీ నార్జో తరువాత తరం స్మార్ట్ఫోన్ లను సూచిస్తుంది. ఈ పరికరాలు మెరుగైన టెక్నాలజీ ప్రీమియం ఫీచర్స్ తో వినియోగదారుల వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేస్తూ కర్వ్ లో ముందు ఉండడానికి వినియోగదారులకి సహాయం చేస్తుంది. కొత్త రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ తక్కువ కాంతి లో కూడా ఫోటోలు తియ్యగలిగే ప్రమాణాలను కలిగి ఉంది. ఇది రియల్ మీ ఆధునీకరణ, గొప్పతనాన్ని మరింత మెరుగైన విధంగా చేస్తుంది. రియల్ మీ లైన్ అప్ ద్వారా నార్జో ను మెరుగైన విధంగా తీసుకొని వస్తూ వినియోగదారులకి మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని ప్రణాళికా బద్దంగా నిర్ణయించుకున్నాయి. రియల్ మీ యొక్క నార్జో యమజాన్ డాట్ ఇన్ వెబ్సైట్ లో అందుబాటులో ఉంటుంది మరియు అది తన వినియోగదారులకి మెరుగైన టెక్నాలజీ ను తేవాలి అని నిబద్దత తో ఉంది. రియల్ మీ యొక్క రెండు ప్లాట్ఫారం ల యొక్క ఆలోచన తో రియల్ మీ మార్చ్ 2023 లో యమాజన్ ఆన్లైన్ స్టార్ ను ప్రవేశ పెట్టింది స్మార్ట్ఫోన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రియల్ మీ మెరుగైన ఫీచర్స్ తో శక్తివంతమైన నార్జో 70 ప్రో 5 జి ను ప్రవేశ పెట్టింది. అద్భుతమైన, బ్లర్ లేని ఫోటోలను తియ్యడానికి ఆప్టికల్ ఇమేజ్ స్టెబులైజేషన్( ఓ ఐ ఎస్) తో భారత దేశపు మొదటి 50 %వీదీ% కెమెరా అయిన ఐ ఎం ఎక్స్ 890 ను తయారు చేసింది. ఈ స్మార్ట్ఫోన్ యొక్క చూపు హారియాజన గ్లాస్ డిజైన్ వల్ల మరియు 120%ఏ్గ% అల్ట్రా స్మూత్ ఏమోలెడ్ డిస్ప్లే వల్ల మెరుగు అవుతుంది. ఇది విభిన్నమైన రంగులని నలుపు రంగును అందిస్తుంది. మీడియా టెక్ డిమెన్సిటీ 7050 5 జి చీప్ సెట్ వారి పరికరం బాగా పని చేస్తుంది మరియు వేగవంతమైన ఇంటర్నెట్ కోసం 5 జి ని జోడిస్తుంది. విభాగం లో మొదటి రియల్ మీ నార్జో 70 ప్రో స్క్రీన్ ని ముట్టుకోకుండా ఎలాంటి చార్యలనైనా ఎయిర్ గెస్చర్స్ ద్వారా నియంత్రిస్తుంది. ఎక్కువ వాడినప్పుడు మెరుగైన పనితీరు కోసం అది వేడిని విదూయాల చేసే 3 డి వి సి కూలింగ్ సిస్టమ్ తో వస్తుంది. ఈ స్మార్ట్ఫోన్ 5000%పొాష్ట్ర% పెద్ద బ్యాటరీ ఉంటుంది మరియు అది 67 %ఔ% ల సూపర్ వి ఓ ఓ సి ఛార్జింగ్ టెక్నవలజీ ని మెరుగైన పవర్ పెరుగుదల కి ఉపయోగపడుతుంది. చివరగా రియల్ మీ యు ఐ 5.0 యాండ్రోయిడ్ 14 మీద సున్నితమైన వినియోగదారుని ఇంటర్ఫేస్ తో సహ కస్టమైజేషన్ ఎంపికల కోసం మరయు మెరుగైన ఫీచర్స్ కోసం వాడడానికి ఉపయోగపడుతుంది. రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి అనేది రెండు విభిన్న రంగులు అయిన గ్లాస్ గ్రీన్ మరియు గ్లాస్ గోల్డ్ రంగులలో అందుబాటులో ఉంటుంది మరియు అవి రెండు స్టోరేజ్ రకాలలో 8%+దీం128+దీ% లో 19,999 కి మరియు 8%+దీం256+దీ% 21,999 రూపాయాలకి అందుబాటులో ఉంటాయి ఈరోజు మనం రియల్ మీ నరజో 70 ఒరో 5 జి యమజాన్. స్మార్ట్ఫోన్ పరిశ్రమ లో తక్కువ కాంతి లో సరదాగా వెళ్ళి ఉండే హక్కుని ఇస్తుంది. రియల్ మీ యొక్క నర్జో తో మేము వస్తువులని ముందుకి తోస్తున్నాము మరియు టెక్నికల్ ప్రేక్షకులకు యువటార్నీకి నచ్చే వైపు తొయ్యలి అనుకుంటున్నాయి. రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి తో మనం ఎన్నడూ చూడని టెక్నాలజీ మరియు మెరుగాయియన్ ఫీచర్స్ ని వర్ణించడం ద్వారా మధ్య రేంజ్ విభాగన్నవ్ వర్ణించగళం. ఈ స్మార్ట్ఫోన్ మన స్థానాన్ని మరింత గట్టి పరిస్తుంది మరియు అది విభిన్నమైన స్మార్ట్ఫోన్స్ ట్రెండ్ ని కూడా సెట్ చేస్తుంది అని రియల్ మీ యొక్క ప్రతినిధి లాంచ్ గురించి మాట్లాడయాఉతు అన్నారు నార్జో సిరీస్ దాని శక్తివంతమైన పనితీరు, డిజైన్ మరియు డబ్బుకు తగిన విలువ తో యమజాన్ డాట్ ఇన్ లో వినియోగదారులచే అత్యధిక రేటింగ్ పొందింది. అత్యాధునిక కెమెరా మరియు అద్భుతమైన గ్లాస్ డిజైన్తో సెగ్మెంట్లో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేయాలనే లక్ష్యంతో స్మార్ట్ఫోన్ నార్జో 70 ప్రోని ప్రారంభించినందుకు మొత్తం రియల్ మీ బృందానికి మేము మా అభినందనలు తెలియజేస్తున్నాము. ఇతర ఉత్తేజకరమైన లాంచ్ ఆఫర్లతో పాటుగా, వినియోగదారులు క్రెడిట్ కార్డ్ అవసరం లేకుండా యమజాన్ పే లేటర్ ఎంపిక తో నార్జో 70 ప్రోలో 3 నెలల వరకు ఎలాంటి ఖర్చు లేని వాయిదాలను లి ఉపయోగిస్తూ నిమిషాల వ్యవధిలో అవాంతరాలు లేని తక్షణ రుణాన్ని కూడా పొందవచ్చని మేము సంతోషిస్తున్నాము. రియల్ మీ తో మా నిరంతర నిశ్చితార్థం గురించి మేము గర్విస్తున్నాము మరియు నార్జో 70 ప్రోతో పాటు, మేము మా 5%+% స్మార్ట్ఫోన్ల పోర్ట్ఫోలియోను మరింత విస్తరించాము అని యమజాన్ ఇండియా వైర్లెస్ మరియు ఇంటి వినోద్ధ డైరెక్టర్ రంజిత్ బాబు లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు వినూత్న చిప్సెట్లను అభివృద్ధి చేయడంలో పరిశ్రమ నాయకుడిగా మీడియా టెక్ స్మార్ట్ఫోన్ పరిశ్రమకు అధిక-పనితీరు పరిష్కారాలను అందించడంలో బలమైన చరిత్రను కలిగి ఉంది. రియల్ మీతో మా సహకారం ద్వారా మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ద్వారా ఆధారితమైన రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి ని వినియోగదారులకు అందించడానికి మేము మా సామూహిక నైపుణ్యాన్ని ఉపయోగించాము. మీడియా టెక్ డైమెన్సిటీ 7050 టి ఎస్ ఏం సి 6%ఎఎ% అధునాతన ప్రక్రియతో రూపొందించబడింది మరియు అద్భుతమైన సి పి యు పనితీరును అందజేస్తుంది మరియు అధిక నాణ్యతను అందిస్తుంది. దాని అధునాతన ఇమేజింగ్ కెమెరా సాంకేతికతలతో చిత్రాలు, మరియు మెడియా టెక్ హైపర్ ఇంజన్ గేమింగ్తో ఆటగాళ్ళకి అందిస్తుంది అని మీడియా టెక్ మార్కెటింగ్ మరియు సంభాషణల డెప్యూటీ డైరెక్టర్ అనుజ్ సిద్దార్థ్ లాంచ్ గురించి మాట్లాడుతూఅన్నారు.

## గుర్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ



గుర్ల, మార్చి 20, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గుర్లలో బుధవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగ సాగింది. గత మూడు రోజుల నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు ప్రము ఖులు హాజరయ్యారు అదే విధంగా ఈ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు ఆనంద వ్యక్తం చేశారు. ఉదయాన్నే మహిళలు పసుపు నీళ్ల కుండలతో ఎంతో భక్తి శ్రద్ధతో వచ్చి ఆలయమా ప్రాంగణమంతా మహిళలు భక్తులతో నిండిపోయింది. గ్రామములో శ్రీ వెంకటేశ్వర స్వామి స్తోత్రం తో భక్తి భావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా సుమారు 20000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతం డాలుగా తరలివచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధి కిలారి సూర్యనారాయణ భక్తులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.